
అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాలు

పెద్దపల్లి కల్చరల్, సెప్టెంబరు 28 : మహిళా శిశు సంక్షేమ, వయో వృద్ధుల శాఖ ఆధ్వర్యంలో శనివారం పెన్షనర్స్ భవనంలో అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాలు నిర్వహించారు. ఈసందర్భంగా కార్యక్రమానికి పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య హాజరై వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచిస్తూ వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ సూపరింటెండెంట్ రాజయ్య, ఎఫ్ఆర్వో స్వర్ణలత, పెద్దపల్లి వయోవృద్ధుల కమిటీ ప్రెసిడెంట్ మోహన్‌రావు, కమిటీ మెంబర్స్, పెన్షనర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

డిజిటల్ క్రాప్ సర్వేపై విముఖత

- ఇప్పటికే పని భారంతో సతమతం
- గడిచిన సీజన్లలో ప్రయోగాత్మకంగా కమాన్‌పూర్ మండలంలో సర్వే
- ఈ సీజన్‌లో ముందుకు రాని ఏఈవోలు



కమాన్‌పూర్ మండలంలో పొలం వద్దకు వెళ్లి రైతులతో సెల్ఫీ దిగుతున్న ఏఈవో(ఫైల్)

(ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి)

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్న డిజిటల్ క్రాప్ సర్వేపై వ్యవసాయ విస్తీర్ణాధికారులు విముఖత వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే తాము పనిభారంతో సతమతం అవుతున్నామని, తమ క్లస్టర్ల పరిధిలో ఉండే భూముల వద్దకు వెళ్లి సర్వే చేసేందుకు సమయం సరిపోదని, చాలా రిస్కుతో కూడుకున్న పని అని వ్యవసాయ విస్తీర్ణాధి కారులు వాపోతున్నారు. గత ఏడాది వానాకాలం, యాసంగి సీజన్లలో పైలెట్ ప్రాజెక్టు కింద ఒక మండలంలో చేసిన డిజిటల్ క్రాప్ సర్వే అనుభవనాలను దృష్టిలో పెట్టుకుని ఏఈవోలు డిజిటల్ క్రాప్ సర్వేపై విముఖత వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సీజన్‌లో క్రాప్ బుకింగ్ కార్యక్రమాన్ని చేపడుతున్నది. ఏఈవోలు కొంత మంది రైతుల పొలాల వద్దకు వెళ్లి సదరు రైతులు ఏయే పంటలను ఎంత విస్తీర్ణంలో సాగు చేశారు.. ఏయే రకాలను సాగు చేశారు.. బోరు బావులు, వ్యవసాయ బావులు, వర్షాధారం, కాల్వలు, వ్యవసాయ బావులు, చెరువులు, కుంటల ఎంత సాగు చేశారు అనే అంశాలపై సర్వేచేసి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. తాజాగా కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఆహార భద్రత, పంటల బీమాతో పాటు ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగే పంట నష్టాన్ని అంచనా వేయడం, ఆహార ధాన్యాల ఎగుమతి, పంటల కొనుగోలు, సాగు ప్రణాళిక, మార్కెటింగ్ తదితర అంశాల గురించి డిజిటల్ క్రాప్ బుకింగ్ సర్వే ఎంతో దోహదపడనున్నదని ప్రభుత్వం భావించింది. ఆ మేరకు వ్యవసాయ రంగంలో డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్(డీపీఐ)ని రూపొందించే లక్ష్యంతో 'డిజిటల్ అగ్రి మిషన్' పథకాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకవచ్చింది. దీని కోసం కేంద్ర ప్రభుత్వం 2,817 కోట్ల రూపాయలు కేటాయించింది. రైతులకు ప్రయోజనం చేకూర్చడానికి, వ్యవసాయ సామర్థ్యాన్ని పెంచడానికి ఆధునిక సాంకేతికతను పెంచేందుకు ఈ కార్యక్రమం సద్వినియోగం కానున్నది. రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఈ కార్యక్రమాన్ని దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్నారు.

● ఎన్నో ఇబ్బందులు

రాష్ట్రంలో గడిచిన వానాకాలం, యాసంగి సీజన్‌లో 18 జిల్లాల్లోని 18 మండలాల్లో పైలట్ ప్రాజెక్టు కింద డిజిటల్ సర్వే చేశారు. అందులో భాగంగా జిల్లాలోని కమాన్‌పూర్‌లో డిజిటల్ క్రాప్ సర్వే చేశారు. జిల్లాలో ఆ మండలం చిన్నది కావడంతో పాటు 11 వేల ఎకరాల సాగు భూములున్నాయి. ఆ మండలంలో రెండు వ్యవసాయ క్లస్టర్లు ఉండగా, ఇద్దరు ఏఈవోలు పని చేస్తున్నారు. డిజిటల్ క్రాప్ సర్వేను ఆ మండలంలో ఉన్న ఇద్దరు ఏఈవోలతో పాటు ఇతర మండలాలకు చెందిన మరో ఆరుగురు ఏఈవోలు 8 మంది కలిసి 45 రోజుల పాటు సర్వే చేశారు. ఒక్కో క్లస్టర్ పరిధిలో 5 వేల ఎకరాల భూములున్నాయి. భూముల వద్దకు 20 మీటర్ల దూరం వరకు వెళ్లి పంటను ఫొటోను తీసి పంట వివరాలు, రైతు వివరాలు, తదితర వివరాలన్నింటినీ నమోదు చేయాల్సి ఉంటుంది. వాగులు, వంకలు, కొండలు, కోనలు దాటుకుని, అటవీ ప్రాంతాల్లో ఉండే భూముల వద్దకు, ప్రాజెక్టులు, చెరువులు, కుంటల కింద ఉండే భూముల వద్దకు వెళ్లి క్రాప్ బుకింగ్ చేయడం చాలా కష్టమైన పని అని ఏఈవోలు చెబుతున్నారు. మహిళలకు అయితే సెక్యూరిటీ ఉండదని, చాలా ఇబ్బంది పడాల్సి వస్తుందని అంటున్నారు. ఆయా క్లస్టర్ల పరిధిలోని పంటలను సర్వే చేయడం ఒక ఏఈవోతో సాధ్యమయ్యే పని కాదని అంటున్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద ఒక క్లస్టర్‌లో నలుగురు ఏఈవోలు సర్వే చేస్తే అది పూర్తి కావడానికి 45 రోజులు పట్టాయని జిల్లాలో ఉన్న ఏఈవోలు చెబుతున్నారు. ఇప్పటికే తడిసి మోపెడు పనిభారంతో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీజన్ ప్రారంభం కాగానే ఎరువుల దుకాణాల తనిఖీ చేయడం, రైతులకు వివిధ రకాల పంటలపై అవగాహన కల్పించడం, రైతుబంధు, రైతు బీమా, రుణ మాఫీ, భూసార పరీక్షలు చేయించడం, పంట కోత ప్రయోగాలు చేయడం, సాధారణ క్రాప్ బుకింగ్ చేయడం, ప్రతి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్‌ల్లో పాల్గొనడం, 49 రకాల విధులను నిర్వహించాల్సి వస్తున్నదని ఏఈవోలు చెబుతున్నారు.

● పొరుగు రాష్ట్రాల్లో మాదిరిగా..

జిల్లాలో 54 క్లస్టర్లు ఉండగా, వానాకాలంలో 2,80,000 ఎకరాలు, యాసంగిలో 2 లక్షల 20 వేల ఎకరాల వరకు భూములు సాగవుతున్నాయి. ఈ క్రమంలో డిజిటల్ క్రాప్ బుకింగ్ పని తమను చేయాలని చెప్పడం సరైంది కాదని అంటున్నారు. మహారాష్ట్ర, కర్ణాటక, మధ్యప్రదేశ్,చ ఒరిస్సా లాంటి రాష్ట్రాల్లో టాటాలాంటి ప్రైవేట్ ఏజెన్సీలతో డిజిటల్ క్రాప్ బుకింగ్ సర్వే చేయిస్తున్నాయని అంటున్నారు. తమిళనాడు రాష్ట్రంలో ఏఈవోలకు తోడు వీఆర్ఏలు ఈ సర్వేలో పాల్గొంటున్నారని, ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి రెవెన్యూ గ్రామానికి తాత్కాలిక ప్రాతిపదికన 1000 ఎకరాలకు ఒక విలేజ్ అగ్రికల్చరల్ అసిస్టెంట్‌ను నియమించి వారికి నెలకు 15,500 వేతనం ఇస్తూ ఏఈవో పర్యవేక్షణలో డిజిటల్ సర్వే చేయిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో కూడా అదే ప్రాతిపదికన సహాయకులను నియమించాలని, 20 మీటర్ల వరకు గాకుండా 500 మీటర్ల దూరం నుంచి కూడా సర్వేచేసే విధంగా వెసులుబాటు కల్పించాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, అటవీ శాఖ ఉద్యోగులకు ఇస్తున్నట్లుగా రిస్క్ అలవెన్స్ ఇవ్వాలని, వ్యవసాయ శాఖ ద్వారా సెల్‌ఫోన్‌తో పాటు సిమ్‌కార్డు జారీ చేయాలని ఏఈవోలు డిమాండ్ చేస్తున్నారు. ఈ సీజన్‌లో డిజిటల్ క్రాప్ బుకింగ్ సర్వే చేసేందుకు సుముఖత వ్యక్తం చేయడం లేదు. జిల్లాలో ఇప్పటి వరకు డిజిటల్ క్రాప్ బుకింగ్ సర్వే చేపట్టలేదు. ఈ సర్వే నుంచి తమకు మినహాయింపు నివ్వాలంటూ ఏఈవోలు మండల వ్యవసాయ శాఖాధికారి నుంచి మొదలుకుని వ్యవసాయ కమిషనర్ వరకు వినతిపత్రాలు అందజేశారు.

అభివృద్ధి పనులను ప్రాధాన్య క్రమంలో పూర్తిచేయాలి

- కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, సెప్టెంబర్ 28 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో వివిధ ఇంజనీరింగ్ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు ప్రాధాన్యత క్రమం ప్రకారం పూర్తి చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. శనివారం ఆయన కలెక్టరేట్‌లో వివిధ ఇంజనీరింగ్ విభాగాల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులపై సమీక్షించారు. రోడ్లు భవనాల శాఖ, పంచాయతీరాజ్ శాఖ, తెలంగాణ స్టేట్ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కింద మన జిల్లాలో చేపట్టిన పనులు, వాటి పురోగతి వివరాలను అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో చివరి దశకు చేరుకున్న అభివృద్ధి పనులకు ప్రాధాన్యత కల్పిస్తూ వాటిని పూర్తిచేసి ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ సూచించారు. వరద ప్రభావితం వల్ల మరమ్మతులకు గురైన రోడ్లు, ఇతర మౌలిక వసతుల మరమ్మతుల నిమిత్తం మంజూరు చేసిన నిధులను వినియోగించుకొని ఆ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలలో చేపట్టిన టాయిలెట్ల నిర్మాణం, మరమ్మతు పనులు వేగవంతంగా పూర్తికావాలని అన్నారు. ఈ సమావేశంలో టీఎస్ఈడబ్ల్యూఐడీసీ ఈఈ అనిత, పంచాయతీరాజ్ ఈఈ గిరీష్‌బాబు, ఆర్అండ్‌బీ ఈఈ భావ్‌సింగ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఆదర్శవంతంగా మల్లన్న ఆలయ అభివృద్ధి

- ఎమ్మెల్యే విజయరమణారావు



ఓదెలలో శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

ఓదెల, సెప్టెంబరు 28 : ఓదెల మల్లికార్జున స్వామి క్షేత్రాన్ని ఆదర్శవంతంగా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ సమీపంలో మదన పోచమ్మ ఆలయ చుట్టూరా దాతల సహకారంతో నిర్మించనున్న ప్రహరీ గోడకు శనివారం ఎమ్మెల్యే విజయరమణారావు, చైర్మన్ మేకల మల్లేశంతో కలిసి శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మల్లికార్జున స్వామి క్షేత్రం అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. మల్లన్న ఆలయ మీదుగా రూ.16కోట్ల వ్యయంతో డబుల్ రోడ్డు నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపించామని, అలాగే ఆలయం చుట్టూర డబుల్ రోడ్డు నిర్మించి, సెంట్రల్ లైట్లు ఏర్పాటు చేస్తానని తెలిపారు. ఆలయ అభివృద్ధికి ముందుకు వస్తున్న దాతలను, ఇటీవల తిరుమల తిరుపతి దేవస్థానంలో అవార్డు, అర్చక రత్న బిరుదు పొందిన ఆరుట్ల నరసింహచారిని సన్మానించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మూల ప్రేమ్‌సాగర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ళ సుమన్‌రెడ్డి, మాజీ చైర్మన్ గోపు నారాయణరెడ్డి, ధర్మకర్తలు కనికిరెడ్డి సతీష్, ఆరెల్లి మొండయ్య, భత్తుల రమేష్, చింతం వెంకటస్వామి, రాపర్తి మల్లేశం, మూడెత్తుల శ్రీనివాస్, చింతమొగిలి, మ్యాడగోని శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు చీకట్ల మొండయ్య, బోడకుంట శంకర్, గుండెటి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఓదెల మల్లన్న ఆలయ చైర్మన్ పదవి యాదవులకే ఇవ్వాలి

పెద్దపల్లిటౌన్, సెప్టెంబరు 28: ఓదెల మల్లికార్జున స్వామి చైర్మన్ పదవి తిరిగి యాదవులకే ఇవ్వాలని అఖిలభారత యాదవ మహాసభ నాయకులు కోరారు. మల్లన్న సన్నిధిలో ఆలయ చైర్మన్ మేకల మల్లేషంతో కలిసి మహాసభ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సందనవేన రాజేందర్ యాదవ ఆధ్వర్యంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావుకు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదవ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు మారం తిరుపతి యాదవ్, ప్రధాన కార్యదర్శి గొడుగు రాజ్ కుమార్ యాదవ్, గొర్రెల పెంపకందారుల యూనియన్ మాజీ చైర్మన్ తమ్మడబోయిన ఓదెలు యాదవ్, కాల్వ శ్రీరాంపూర్ మండల యాదవ సంఘం అధ్యక్షుడు గాజనవేణి సదయ్య యాదవ్, తాత రాజు యాదవ్, అసరి రమేష్ యాదవ్, విద్యార్థి సంఘ నాయకుడు కూకట్ల నవీన్ యాదవ్, డైరెక్టర్ మల్లేష్ యాదవ్, రామచంద్ర యాదవ్, సంపత్ యాదవ్, గట్టు యాదవ్, గట్టు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలపై చైర్‌పర్సన్‌కు ఫిర్యాదు

మంథని, సెప్టెంబర్ 28: మున్సిపల్ పరిధిలో పలుచోట్ల భూకబ్జాలు, అక్రమ నిర్మాణాలపై చైర్‌పర్సన్ పెండ్రి రమసురేష్‌రెడ్డికి ప్రజాసంఘాల నేతలు శనివారం ఫిర్యాదు చేశారు. స్థానిక శ్రీపాదకాలనీ, పట్టణ శివారులోని గౌడ్స్, పద్మశాలి వీధి వారి ప్లాట్లలో ఎలాంటి పట్టాలు లేకుండా కొందరు అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపించారు. వీటిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నేతలు బూడిద తిరుపతి, బూడిద గణేష్, బావు రవిలు పాల్గొన్నారు.

B.Ed. (Admissions)

Few Management seats are available with affordable Fee at

Alexander B.Ed. College

Urdu, English, Telugu Medium in Mugdumpur, Karimagar-505186

Cell: 86887 63015, 81794 85260

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

సాయి PVT ITI- జగిత్యాల

★ సాయి PVT. ITI జగిత్యాల Hurry up... కొద్ది సీట్లు మాత్రమే కలవు, 10వ తరగతి ఉత్తీర్ణులైనవారికి చివరి అవకాశముగా ఎలక్ట్రీషియన్, డ్రాఫ్ట్‌మెన్, సివిల్ & మెకానిక్ డీజిల్ ట్రేడ్స్‌లో చేరుటకు అడ్మిషన్లు జరుగుచున్నవి. సంప్రదించండి: సెల్: 81063 71128

AJK-201578

ADMISSIONS OPEN 2024-25

★ MLT / MPHW (F) / (ANM) ACP / CSE / ELG: SSC PASS. DMLT / DMPHA (M) / D.O.A., D.M.IT / DMST / DANS / D.R.G.A / ELG: INTER ANY GROUP OR DIPLOMA ANY PASS. SAGAR PARA MEDICAL COLLEGE OPP: KARIMNAGAR DAIRY, JAGITYAL CELL NO: 95159 85530, 7HILLS COMPLEX, MUKARM PURA, KARIMNAGAR. CELL NO: 99639 37007/81793 29761

AJK-201617

అమ్మబడును

★ కరీంనగర్ పట్టణంలో గ్లాస్ డోర్ పార్టీషన్ మరియు సి.సి. కెమెరా అమ్మకానికి కలదు. వెంటనే సంప్రదించండి. సెల్ : 83096 28516

AJK-201626

పాస్‌పోర్ట్ పోయినది

★ జక్కుల మల్లేశ్ తండ్రి : శంకరయ్య, ఇ.నెం. 5-79, గ్రా : దమ్మన్నపేట్ మండలం : ధర్మపురి, జిల్లా: జగిత్యాల, గారికి సంబంధించిన నెం. U7565362 గల పాస్‌పోర్ట్ దమ్మన్నపేట నుండి ధర్మపురికి వస్తుండగా ఎక్కడోపోయినది. దొరికినవారు సంప్రదించండి. 91214 13632

AJK-201593

కావలెను

★ ప్రముఖ ప్రసిద్ధిగాంచిన కంపెనీలో టీ-లీడర్స్‌గా జగిత్యాల మరియు చుట్టు ప్రక్క ప్రాంతాలలో పనిచేయుటకు స్త్రీపు కావలెను. అర్హత : 10th ఆ పైన సెల్ 93930 55164

AJK-15974

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధంలేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా / ఇతరత్రా నమ్మించబడిన / క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

3+2 స్కీం కలదు

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనలకై సంప్రదించండి

కరీంనగర్ :- సెల్ : 9703618691, 9985410640

జగిత్యాల :- సెల్ : 99854 11262

మెట్‌పల్లి :- సెల్ : 70131 42966

వేములవాడ, సిరిసిల్ల :- సెల్: 99854 11063

పెద్దపల్లి :- 95509 00238

ఖనిలో ఆకట్టుకుంటున్న హస్తకళా ప్రదర్శన

- వివిధ రాష్ట్రాల నుంచి చీరలు, జ్యువెల్లరీస్, హ్యాండ్‌క్రాఫ్ట్స్ - 18రోజుల పాటు అమ్మకాలు



సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన హస్తకళా ప్రదర్శన

కళ్యాణ్‌నగర్, సెప్టెంబరు 28: దేశంలో చేనేత కళాకారులచే అద్భుత అల్లికలతో తయారు చేసిన చేనేత హస్తకళ ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంటుంది. గోదావరిఖని సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన ఈ కళా ప్రదర్శనలో పది రాష్ట్రాల నుంచి చేనేతతో తయారైన దుస్తుల అమ్మకాలతో పాటు స్టోన్, జ్యుల్లరీస్, కుర్తా, డెస్ మెటీరియల్, డోర్ కట్టర్స్, పెరల్స్, ఉడెన్ హ్యాండ్ క్రాఫ్ట్స్, బంజార కోల్‌కతా బ్యాగ్స్, జైపూరీ రాంజీ, ఒరిస్సా హ్యాండ్ క్రాఫ్ట్‌తో పాటు తెలంగాణలోని గద్వాల, నారాయణపేట, పోచంపల్లి, ఉత్తరప్రదేశ్ జామ్‌దాని, బనారస్, లక్నో డ్రెస్ మెటీరియల్, రాజస్థాన్‌లోని కోట, బందన్, బ్లాక్ ప్రింట్స్, సంగ్నరి ప్రింట్స్, డ్రెస్‌మెటీరియల్, కర్నాటకలోని క్రేప్, ప్రింటెడ్ సారీలు, డెస్ మీటీరియల్స్, మధ్యప్రదేశ్‌లోని చందేరి, మహేశ్వరి, జమ్ము కాశ్మీర్‌లోని ఎంబ్రాయిడరీ చీరలు, పాష్మీన్‌శాల్, డ్రెస్ మెటీరియల్, ఆంధ్రప్రదేశ్‌లోని ధర్మవరం, వెంకటగిరి, మంగళగిరి, కలంకారి, ఉప్పడలోని చీరలతో పాటు అస్సాంలోని మూగా, ఎరిశిల్క్, బీహార్‌లోని బాగల్పూర సిల్క్, ట్రస్సర్, చత్తీస్‌ఘడ్‌లోని ట్రిబుల్‌వర్క్, కోస సిల్క్‌చీరలు, గుజరాత్‌లోని బందాని, కచ్చ ఎంబ్రాయిడరీ డ్రెస్‌తో పాటు చీరలను, నేతన్నలు నేసిన చీరలను ఈ స్టాల్‌లో ప్రదర్శనకు ఉంచారు. ఈ ఎగ్జిబిషన్ సందర్భంగా 65శాతం డిస్కౌంట్‌ను బతుకమ్మ, దసరా సంబరాల సందర్భంగా ఇవ్వనున్నట్టు నిర్వాహకులు సంజీవ్ తెలిపారు.

అందుబాటులో కొత్తరకం వస్తువులు..

- మేనేజర్ బాజు మండేలా



దసరా సందర్భంగా కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేనేత హస్త కళా ప్రదర్శనను ఆదరించాలి. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి అనేక రకాల చీరలు, నేతన్నలు నేసిన దుస్తుల అమ్మకాలతో పాటు జ్యువెల్లరీస్, హ్యాండ్ క్రాఫ్ట్స్, చేతితో చెక్కిన బొమ్మలను ఈ ప్రదర్శనలో ఉంచాం. కోల్‌బెల్ట్ ప్రజలు ఆదరించాలి.

ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను త్వరగా పూర్తిచేయాలి

పెద్దపల్లి రూరల్, సెప్టెంబరు 28 : గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి పూర్తి చేయాలని పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య అన్నారు. శనివారం పెద్దపల్లి మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పెద్దపల్లి మండల పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సమావేశానికి జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య హాజరై పంచాయతీ కార్యదర్శులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో డీఎల్‌పీవో వేణుగోపాల్, ఎంపీవో ఫయాజ్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

పెద్దపల్లిటౌన్, సెప్టెంబరు 28: పారిశుధ్య కార్మికులు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతారెడ్డి సూచించారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో స్వచ్ఛ సర్వేక్షణ్ స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ పారిశుధ్య కార్మికులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లను ఘనంగా సన్మానించి ప్రశంసా పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఆకుల వెంకటేష్, ఏఈ సతీష్, టీపీఎస్ వినయ్, జూనియర్ అసిస్టెంట్లు ఆరేపల్లి సురేందర్, దేవానంది రమాకాంత్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు రామ్మోహన్‌రెడ్డి, పులిపాక రాజు, మున్సిపల్ సిబ్బంది పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

యశోద మెడికల్ సెంటర్

యశోద హాస్పిటల్స్

3-1-397/ఎ, హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ ప్రక్కన, అంబేడ్కర్ రోడ్, కరీంనగర్

సూపర్ స్పెషాలిటీ వైద్యనిపుణులు మీ చేరువలో

ప్రత్యేకతలు	వైద్యులు	తేది
వెన్నెముక వ్యాధులకు కన్సల్టేషన్: నడుము నొప్పి, మెడ నొప్పి, కాళ్ళు, చేతులు తిమ్మిర్లు, నరం ఒత్తిడి సమస్యలు, వెన్నెముక (ఫ్రాక్చర్ ట్రీట్‌మెంట్స్), పార్శ్వగూని చికిత్స (స్కోలియోసిస్ సర్జరీ), వెన్నెముక ఇన్ఫెక్షన్, అడ్వాన్స్‌డ్ స్పైనల్ టెక్నిక్స్	డా॥ కిరణ్ కుమార్ లింగుట్ల MBBS, D Ortho, MRCS (Edinburgh-UK), FRCS Ed (Tr & Ortho), M.ch Ortho UK, BOA Sr. Spine Fellowship UHW, Cardiff, UK సీనియర్ కన్సల్టెంట్ స్పైన్ సర్జన్	01-10-2024 1వ మంగళవారం ఉ॥ 10 గం॥ నుండి మ॥ 4 గం॥ వరకు
గ్యాస్ట్రో వ్యాధులు : ప్యాంక్రియాస్, లివర్, కడుపు మరియు ప్రేగులకు సంబంధించిన వ్యాధులు	డా॥ ఎం.ఎస్. పవన్ కుమార్ MS, M.Ch (AIIMS), FLT (Seoul) కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్	
బ్లడ్ క్యాన్సర్, రక్త సంబంధిత వ్యాధులకు కన్సల్టేషన్: ప్లేట్‌లెట్స్ సంఖ్య తగ్గడం / పెరగడం, బ్లడ్ క్యాన్సర్, లుకేమియా, లింఫోమా, రక్తహీనత, అన్ని రకాల రక్త సంబంధిత వ్యాధులు, బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్	MD, DM (AIIMS) కన్సల్టెంట్ క్లినికల్ హెమటాలజిస్ట్ & బిఎంటి వైద్యులు	
కిడ్నీ వ్యాధులు: మూత్రపిండాలలో రాళ్ళు, మంట, మూత్ర విసర్జనలో సమస్యలు, అధిక రక్తపోటు, షుగర్ వ్యాధిగ్రస్తులలో మూత్రపిండాల సమస్యలు	డా॥ మహేష్ కోట కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్	02-10-2024 1వ బుధవారం ఉ॥ 10 గం॥ నుండి మ॥ 4 గం॥ వరకు
న్యూరో & ఇంటర్వెన్షనల్ రేడియాలజీ వ్యాధులు : మెదడులో రక్తనాళాలు బ్లాక్ అవ్వడం, కాళ్ళల్లో రక్తనాళాలు మెలిక పడటం, కాన్పు తరువాత గర్భాశయంలో అధిక రక్తస్రావం, దగ్గినప్పుడు రక్తం పడటం, డయాలసిస్ ఫిస్టులా బ్లాక్ అవ్వడం	డా॥ శ్రీహరీష్ వంకాయలపాటి MBBS, DNB, DM (Neuro & Interventional Radiology) MNAMS, EDiR (European diploma in radiology) కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ న్యూరోరేడియాలజిస్ట్	
జాయింట్ రీప్లేస్‌మెంట్ : మోకాళ్ళు, తుంటి, మోచేయి, భుజం, కీళ్ళు వెన్నెముక నొప్పులు మరియు ఎముకల సంబంధిత వ్యాధులు	డా॥ అమిత్ రెడ్డి. పి MBBS, PGD (Orthopaedics), DNB (Orthopaedic Surgery), MNAMS (Orthopaedic Surgery) సీనియర్ కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్	
కండరాలు, కీళ్ళ నొప్పుల వ్యాధులు : కండరాల నొప్పులు, కీళ్ళవాపులు, ఆటోఇమ్యూన్, అన్నిరకముల ఎముకల వ్యాధులు	డా॥ వి. రాజేంద్ర వరప్రసాద్ MD, DM Rheumatology, APLAR Fellow, Former Associate Professor in Rheumatology, NIMS కన్సల్టెంట్ రుమటాలజిస్ట్	03-10-2024 1వ గురువారం ఉదయం10 గం॥ నుండి మధ్యాహ్నం 4 గం॥ వరకు
గ్యాస్ట్రో వ్యాధులు : జీర్ణకోశ, ఊబకాయం, అబ్డామినల్ క్యాన్సర్ మరియు ప్రేగులకు సంబంధించిన వ్యాధులు	డా॥ కిరణ్ పెద్ది MRCP (UK), FRCP (London), CCT Gastro (UK), Fellowship in Advanced Endoscopy & IBD (Australia) కన్సల్టెంట్ మెడికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్	
కిడ్నీ వ్యాధులు : కిడ్నీ మార్పిడి అవసరం ఉన్న వాళ్ళు, డయాబెటిస్ వల్ల వచ్చే కిడ్నీ వ్యాధులు, అధిక రక్తపోటు, మధుమేహం వ్యాధిగ్రస్తులలో మూత్రపిండాల సమస్యలు, క్రానిక్ & అక్యూట్ కిడ్నీ వ్యాధి సమస్యలు	MD, DM Nephrology (Osm) Fellowship in Clinical (Dialysis, Transplant) & Critical Care Nephrology కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్	04-10-2024 1వ శుక్రవారం ఉదయం10 గం॥ నుండి మధ్యాహ్నం 4 గం॥ వరకు
క్యాన్సర్, హిమటాలజీ వ్యాధులు : అసాధారణ మచ్చలు, గడ్డలు, మానని పుండ్లు, రొమ్ములో నొప్పిలేని కణుతులు, దగ్గినప్పుడు రక్తం రావడం, ప్లేట్‌లెట్స్ సంఖ్య తగ్గడం / పెరగడం, బ్లడ్ క్యాన్సర్, లింఫోమా, రక్తహీనత, అన్ని రకాల రక్త సంబంధిత వ్యాధులు	MBBS (Gold Medalist), DNB (General Medicine) DM (Medical Oncology, TMH) కన్సల్టెంట్ మెడికల్ & హెమటో ఆంకాలజిస్ట్	
మెదడు, వెన్నెముక మరియు నరాల వ్యాధులకు: మెదడులో గడ్డలు, రక్త స్రావం, చీము గడ్డలు, పక్షవాతం, తలకు గాయం, తల నొప్పి, పార్కిన్సన్ మరియు ఫిట్స్ వ్యాధులకు, వెన్నుపాము గడ్డలు, డిస్క్ సమస్యలు, ఫ్రాక్చర్ మరియు క్లిష్టమైన న్యూరో శస్త్రచికిత్సలు	డా॥ కె.ఎస్. కిరణ్ MS (Gen Surgery), M.Ch (Neurosurgery, OSM) Ex-Assistant Professor, NIMS	
రక్తనాళాల వ్యాధులు : రక్తప్రసరణ ఆగిపోవుట, పాదములు నల్లబడుట, రక్త నాళములు చిట్లి పోవుట, కాళ్ళ నరాలు ఉబ్బడం, రక్త నాళాల పునరుద్ధరణ	డా॥ దేవేందర్ సింగ్ MS, DNB (Vascular), FIVS (UK) కన్సల్టెంట్ వాస్కులర్ & ఎండో వాస్కులర్ సర్జన్	06-10-2024 1వ ఆదివారం ఉ॥ 10 గం॥ నుండి మ॥ 4 గం॥ వరకు
జాయింట్ రీప్లేస్‌మెంట్ : మోకాళ్ళు, తుంటి, మోచేయి, భుజం, కీళ్ళు వెన్నెముక నొప్పులు మరియు ఎముకల సంబంధిత వ్యాధులు	డా॥ మనోజ్ చక్రవర్తి MS (Ortho), M.Ch (Ortho) కన్సల్టెంట్ జాయింట్ రీప్లేస్‌మెంట్ & ఆర్థోపెడిక్ సర్జన్	

అపాయింట్‌మెంట్ కొరకు: 915 424 6125

ఆంధ్రజ్యోతి లో మీ శ్రేయస్సు కోరే వారికి అందించండి...

పదవీ విరమణ శుభాకాంక్షలు

మీ ఆఫీసులలో...

మీ సహోద్యోగులలో...

మీ కుటుంబ సభ్యులలో...

ఎవరైనా రిటైర్ అవుతున్నారా?

పదవీ విరమణ ప్రకటనలకు 25% రాయితీ

ఆంధ్రజ్యోతి కార్యాలయం ప్రకటనల విభాగము

కరీంనగర్ సెల్ : 99854 11278, 99859 21353, 97036 18691, 99854 10640, పెద్దపల్లి సెల్: 95509 00238

జగిత్యాల సెల్: 99854 11262, మెట్‌పల్లి సెల్: 70131 42966,

వేములవాడ, సిరిసిల్ల సెల్: 99854 11063



రాజాబహద్దూర్ వెంకటరామారెడ్డి విజ్ఞాన పరిషత్, రెడ్డి సంక్షేమ సంఘం, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో

శ్రీ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, సుడా చైర్మన్ గారికి

ఆత్మీయ సన్మాన కార్యక్రమం

తేది : 29-09-2024 ఆదివారం రోజున సమయం : ఉదయం 11గం.లకు

స్థలం : RBVRR కళ్యాణ మండపం, సీతారాంపూర్, కరీంనగర్

కావున ఇట్టి సన్మాన కార్యక్రమంలో రెడ్డి కులబాంధవులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని కోరుచున్నాము

SRI VENKATA SAI INFRA PROJECTS

G. Seetharam Reddy Proprietor

DEVARA THANDAVAM



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
7.45,11.00,2.30,6.15,9.45
సంధ్య 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
11.00,2.30,6.00,9.30
సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
7.45,11.00,2.30,6.00,9.30

MASS JATHARA



చికిత్స పొందుతూ వృద్ధుడి మృతి

గంగాధర, సెప్టెంబరు 28: మండలంలోని పత్తికుంటకు చెందిన తాళ్ల మల్లయ్య(78) అనే వృద్ధుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఎస్‌ఐ నరేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మధురానగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని పత్తికుంటకు చెందిన తాళ్ల మల్లయ్య ఈనెల 27న తన ఇంటి ముందు రోడ్డు దాటుతున్నాడు. మండలంలోని గర్షకుర్తికి చెందిన ద్విచక్రవాహనదారుడు అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ మల్లయ్య ను ఢీ కొట్టాడు. బాధితుడు కరీంనగర్‌లో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. మృతుడు మల్లయ్య కుమారుడు రవీందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ నరేందర్‌రెడ్డి తెలిపారు.

డిగ్రీలో ప్రవేశాలకు రేపు తుది గడువు

హుజూరాబాద్, సెప్టెంబరు 28: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశ పొందడానికి సోమవారంతో గడువు ముగియనుందని హుజూరాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇందిరాదేవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్, పాలిటెక్నిక్, ఐటీఐ, ఉత్తీర్ణులైన వారు అర్హులని పేర్కొన్నారు. హుజూరాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యయన కేంద్రంలో చదువాలనుకునే విద్యార్థులు 050 కోడ్‌ను ఎంపిక చేసుకోవాలని సూచించారు. సమాచారం కోసం అధ్యయన కేంద్రంలో సంప్రదించాలని తెలిపారు.

భార్య చేతిలో భర్త హతం

మానకొండూర్, సెప్టెంబరు 28: మానకొండూర్‌లో భార్య చేతిలో ఓ భర్త మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మానకొండూర్‌లోని రాజీవ్‌నగర్ కాలనీకి చెందిన మోటం సమ్మక్క- మోటం పోచయ్య (50) దంపతులకు కూతురు ఉంది. కూతురుకు వివాహం చేశాడు. దంపతులు పాత సామాను వ్యాపారం చేసుకుంటూ జీవిస్తున్నారు. కొంత కాలంగా కుటుంబంలో గొడవలు జరుగుతున్నాయి. విసిగిపోయిన సమ్మక్క శుక్రవారం రాత్రి ఇంటి ఆవరణలో రోకలి బండతో తలపై కొట్టడంతో పోచయ్య తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సమ్మక్కపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ స్వామి తెలిపారు.

అడవి పందుల దాడిలో వరి పంట ధ్వంసం

- ఆందోళనలో అన్నదాతలు

కోనరావుపేట, సెప్టెంబరు 28: కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామ శివారులో అడవి పందుల దాడిలో వరి పంట ధ్వంసమైంది. మామిడిపల్లికి చెందిన మోకిడి శ్రీనివాస్ అనే రైతుకు చెందిన వరి పొలంను అడవి పందులు ధ్వంసం చేశాయి. కోతకు వచ్చే సమయంలో వరి పంటను ధ్వంసం చేశాయని బాధిత రైతు తెలిపారు. పంటలపై అడవి జంతువులు దాడి చేస్తుండడంతో చేతికి వచ్చే పంటలు కోల్పోతున్నామని రైతులు ఆందోళన చెందుతున్నారు. అటవీశాఖ అధికారులు నష్టపరిహారం అందజేయాలని బాధిత రైతు కోరాడు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబరు 28: మండల కేంద్రంలోని కామారెడ్డి- సిరిసిల్ల ప్రధాన రహదారిపై శనివారం రెండు బైక్‌లు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయి. మండల కేంద్రానికి చెందిన బాలయ్య తన ద్విచక్రవాహనంపై బస్టాండ్ వైపునకు వస్తున్నాడు. ఈ క్రమంలో గొల్లపల్లి వైపునకు వెళ్తున్న ఎల్లయ్య బైక్ ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో బాలయ్య, ఎల్లయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే వారిని స్థానికంగా ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రెండు కోట్లకు వ్యాపారి ఐపీ

వేములవాడ, సెప్టెంబరు 28: వేములవాడ పట్టణంలోని కోరుట్ల బస్టాండ్ ప్రాంతంలో గల ఓ వ్యాపారి రెండు కోట్ల రూపాయలకు ఐపీ దాఖలు చేసి తనకు అప్పు ఇచ్చిన వారికి నోటీసులు పంపించాడు. చందుర్తి మండలానికి చెందిన సదరు వ్యాపారి సుమారు 10 ఏళ్ల క్రితం వేములవాడకు వచ్చి స్థిరపడ్డాడు. కులవృత్తితో జీవనోపాధి ప్రారంభించి ఆ తర్వాత వ్యాపారం కొనసాగించాడు. నెల రోజుల నుంచి కనిపించకుండా పోయాడు. సుమారు కోటి 36 లక్షల రూపాయలను తాను బాకీ ఉన్నట్లుగా ఐపీ దాఖలు చేస్తూ నోటీసులు పంపించాడు.

సర్టిఫికెట్ల పరిశీలనకు హాజరవ్వాలి

తిమ్మాపూర్, సెప్టెంబరు 28: ప్రభుత్వ జిల్లా విద్యా విక్షణా సంస్థ (డైట్)లో రెండు సంవత్సరాల డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ (డీఈఎల్‌ఈడీ), డిప్లొమా ఇన్ ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ (డీపీఎస్‌ఈ) మొదటి సంవత్సరంలో చేరేందుకు నిర్వహించిన డీఈఈసెట్-2024 ఫలితాల్లో ఉత్తీర్ణులైన అభ్యర్థులు సర్టిఫికెట్ల పరిశీలనకు హాజరు కావాలని ప్రిన్సిపాల్ శ్రీరాంమొండయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్తీర్ణులైన పాత కరీంనగర్ జిల్లాకు చెందిన అభ్యర్థుల ఒరిజినల్ ధ్రువ పత్రాలను గత నెల పరిశీలించామని పేర్కొన్నారు. అనివార్య కారణాల వల్ల ధ్రువపత్రాలు పరిశీలనకు హాజరు కాని అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. అక్టోబరు 1న డీఈఈసెట్ హాల్ టికెట్, ర్యాంక్ కార్డు, ఎసెస్సీ, ఇంటర్ మెమోలు, స్టడీ, కుల, ఆదాయ (2024) ధ్రువ పత్రాలు ఒరిజినల్స్ తీసుకొని ఎల్ఎండీ కాలనీలో గల డైట్ కళాశాలలో హాజరు కావాలని సూచించారు. వివరాలకు డీఈఈసెట్-2024 వెబ్‌సైట్‌ను పరిశీలించాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

అక్టోబర్ 4న బ్రహ్మాండమైన విడుదల



SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

BLOCKBUSTER HIT నేడే చూడండి



దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ (175/- 110/- 55/-)
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.30,6.00,9.30

GLOBAL CINEMAS RELEASE

అక్టోబర్ 4న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్

SRI LAKSHMI PICTURES RELEASE 9885291789

అక్టోబర్ 4న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

RUDRA CREATIONS THRU PARAMJYOTHI FILMS 9848028739

న్యూస్ బాక్స్

దిగువకు విడుదలవుతున్న శ్రీరాంసాగర్ నీరు

జగిత్యాల, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి దిగువ గోదావరిలోకి శనివారం వరద నీరు విడుదల కావడం కొన సాగింది. ప్రాజెక్టు తొమ్మిది వరద గేట్లను ఎత్తి గోదావరిలోకి 28,116 క్యూ సెక్కుల నీటిని వదులుతున్నారు. ఎస్సా రెస్పీలోకి 56,206 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరు తోంది. ప్రాజెక్టులో ప్రస్తుతం 80.501 టీఎంసీల నీరు నిల్వ ఉంది. మిషన్ భగీరథ, సాగు నీటి కాలువలు, ఇతర అవసరాలకు ప్రాజెక్టు నుంచి 56,206 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు.

తల్లిదండ్రులను విస్మరించే పిల్లలు శిక్షార్హులే

జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ గౌడ్

జగిత్యాల అగ్రికల్చర్, సెప్టెంబరు 28: వయోవృద్ధులైన కన్న తల్లితండ్రుల పోషణ, సంరక్షణ బాధ్యత పిల్లలదేనని వారిని విస్మరి స్తే చట్టపరమైన చర్యలు తప్పవని జగిత్యాల డివిజనల్ ఆర్డీవో, వయోవృద్ధుల ట్రిబ్యునల్ చైర్మెన్ మధు సూదన్ హెచ్చరించారు. ఆర్డీవో కార్యాల య చాంబర్‌లో వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం కింద దాఖలు అయిన కేసుల్లో కొడుకులు, కోడళ్లు, కూతర్లను ఆర్డీవో ఎదుట విచారణకు హాజరయ్యారు. ఈ సం దర్భంగా రాయికల్ మండలం అయోధ్య, పట్టణంలోని స్థానిక పోచమ్మ వాడ, గొల్లపెల్లి మండలం వెన్నుమట్ల చెందిన ఫిర్యాదులపై విచారణ జరిపారు. కొడుకులు, కోడళ్లకు అర్డీవో కౌన్సిలింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ ఏవో తఫజుల్ హుస్సేన్, సీనియర్ సిటిజన్స్ జిల్లా కమిటీ అధ్యక్షుడు హరి అశోక్ కుమార్, ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వ నాథం, వెల్ముల ప్రకాష్‌రావు, సీనియర్ సహా యకులు పద్మజ తదితరులున్నారు.



బస్సు రాని గ్రామాలు...

మండలంలో చాలా వరకు మారుమూల పల్లెలే ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఏ అవసరం వచ్చినా మండల కేంద్రం, సమీప గ్రామాలకు వెళ్లాల్సిందే. మండలంలోని ఏస్సార్‌తండా, కేసీఆర్‌తండా, పాటిమీద తండా గ్రామాలకు నేటి వరకు ఒక్కసారి కూడా పల్లెవెలుగు బస్సు నడవలేదు. కోండ్రికర్ల, కోనరావుపేట, మెట్లచిట్టాపూర్, బండలింగాపూర్, పెద్దాపూర్, సత్తక్కపల్లి, రాజేశ్వర్ రావుపేట, రామారావుపల్లె, రంగరావు పేట గ్రామాలకు ఉదయం, సాయంత్రం ఒక్కసారి మాత్రమే వస్తున్నాయి.

పల్లె వెలుగు చూడని గ్రామాలెన్నో..

● ప్రజలకు తప్పని ప్రయాణ తిప్పలు ● మహాలక్ష్మి పొందని మహిళలు



ఏఎస్సార్‌తండా శివారులో బస్సు కోసం పడిగాపులు కాస్తున్న మహిళలు

మెట్‌పల్లి రూరల్, సెప్టెంబరు, 23 : మెట్‌పల్లి ఆర్టీసీ డిపో పరిధిలోని మండలంలో నూతనంగా ఏర్పడిన కొన్ని గ్రామపంచాయతీలతో పాటు మరి కొన్ని ఆవాస గ్రామాల్లో పల్లె వెలుగు బస్సులు నడపకపోవడంతో ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదు. బస్సులు రాకపోవడంతో విద్యార్థులు, మహిళలు కాలినడకన ప్రైవేటు వాహనాల్లో వెళ్లా ల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఇటీవల రహదారులు ధ్వంసం కావడం, రూట్లు లాభదా యకంగా లేవన్న కారణాలతో చాలా గ్రామాలకు బస్సులను రద్దు చేసింది. దీంతో పలు గ్రామీణ ప్రాంతాలకు పల్లె వెలుగు బస్సులు దూరమయ్యాయి. తప్పని పరి స్థితిల్లో ప్రజలు, విద్యార్థులు ఎక్కువ చార్జీలు చెల్లించి ఆటోలు, ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సి వస్తోం ది. ఆటోలు, జీపుల్లో పరిమితికి మించి ప్రయాణికులు ఎక్కడంతో ప్రయాదాలు కూడా జరిగిన ఘటనలు ఉన్నాయి. కొన్ని గ్రామాలకు పల్లెవెలుగు అసలే రాకపోగా మరికొన్ని గ్రామాల్లో ఉదయం, సాయం త్రం ఒక్కసారి మాత్రమే వెళుతు న్నాయి. పల్లె వెలుగు బస్సులను గ్రామాలకు నడపక పోవడంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు సౌ కర్యానికి మహిళలంతా దూరమవుతున్నా రు. తమ గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పిం చాలని అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బస్సు రద్దు చేసి పదేళ్ల పైన అవుతుంది

గూగ్లవతు రాములు, ఏఎస్సార్‌తండా వాసి



తెలంగాణ రాక ముందు మా గ్రామం మీదుగా బీమ్‌గల్ అప్పుడప్పుడు బస్సు నడిపేవారు. తెలంగాణ ఉద్యమ సమయంలో బస్సును నిలిపి వేసినా రంటే నేటికి బస్సు నడవలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళ లకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించినప్పటికీ తమ గ్రామానికి బస్స రాక ఉచిత ప్రయాణం మా ఊరి మహిళలకు అందడం లేదు. వేరే ఊరికి వెళ్లాలంటే మా ఊరి నుంచి కాలినడక ఊరి చివరన రోడ్డు మీదకు వచ్చి ఆటోలు, ద్విచక్ర వా హనాలపై వెళ్లాల్సి వస్తుంది.

విద్యార్థినులు పోటీ పరీక్షలకు సన్నద్ధమవ్వాలి

రాష్ట్ర కళాశాల విద్యాశాఖ ఆర్‌జేడీ రాజేంద్రసింగ్

జగిత్యాల అగ్రికల్చర్, సెప్టెంబరు 28: డిగ్రీతో పాటు విద్యార్థినులు ఉద్యోగ పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతూ, ఆధునిక కాలానికి అనుగుణ మైన నైపుణ్యాలను పెంపొం దించుకోవాలని, రాష్ట్ర కళాశాల విద్యాశాఖ ఆర్‌జేడీ రాజేంద్ర సింగ్ అన్నారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలను ఆర్‌జేడీ రాజేంద్రసింగ్ పరిశీలిం చారు. ఈ సందర్భంగా తరగతి గదులకు వెళ్లి విద్యార్థులతో మాట్లాడి సమస్యలు, విద్యాబోధన గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం అధ్యాపకులు, విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జిల్లా స్థాయిలో నిర్వహించిన సైన్స్‌ఫేర్, యువజనోత్సవంలో గెలుపొందిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి బహుమతులు అందజేశారు. కళాశాలలో సదుపాయాలు, సమస్యలను చర్చించి త్వరలో విద్యార్థులకు అవసరమైన అదనపు హాస్టల్ వసతిని కూడా సమకూరుస్తామని హామీ ఇచ్చారు. అలాగే పీఎం ఉషా నిధులతో త్వరగా అదనపు తరగతి గదుల నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ చంద్రయ్య, అడాకమిక్ కో ఆర్డినేటర్ డాక్టర్ తత్వాది ప్రమోద్ కుమార్, అధ్యాపకులు వాసవి, రహీమ్, శ్రీలత, రాంచందర్, జమున, సునీత, జ్యోత్స్న విద్యార్థులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రాజేంద్ర సింగ్

పట్టుకున్న డ్రగ్స్, గంజాయి దహనం


పట్టుబడిన డ్రగ్స్, గంజాయి

జగిత్యాల అర్బన్, సెప్టెంబరు 28: జిల్లావ్యాప్తంగా వివిధ పోలీస్‌స్టేషన్‌లలో నమోదైన 43 కేసులలో నిందితుల నుంచి సీజ్ చేసిన 106 కిలోల నిషేధిత గంజాయిని శనివారం దహనం చేశారు. ఎన్‌డీపీఎస్ చట్ట ప్రకారం జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో పర్యావరణ కాలుష్య నియంత్ర నిబంధన పాటిస్తూ దహనం చేశామని జిల్లా డ్రగ్స్ డిస్పోజల్ కమిటీ చైర్మన్, ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అదనపు ఎస్పీ భీంరావు, ఎస్‌బీ డీఎస్పీ రవీంద్ర కుమార్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్ పాల్గొన్నారు.




నరసింహుడి సన్నిధిలో భక్తుల రద్దీ

నరసింహుడి దర్శనం చేసుకుంటున్న భక్తులు, స్వామి దర్శనం కోసం క్యూలో భక్తులు

ధర్మపురి, సెప్టెంబరు 28: ధర్మపురి క్షేత్రంలో భాద్రపద మాసం ఏకాదశి శని వారం భక్తుల రద్దీ నెలకొంది. దీంతో లక్ష్మీ నర సింహ స్వామి అనుబంధ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉదయం ఆలయ వేదపండితులు బొజ్జ రమేష్‌శర్మ తదితర వేద బ్రాహ్మణుల మంత్రోచ్చారణల మధ్య ఆలయ ఉప ప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసా చార్యులు, అర్చకులు స్వామి వారలకు పంచోపనిషత్తులతో అభిషేకం, సప్త హార తులు జరిపారు. గోదావరిలో స్నానాలు చేసిన భక్తులు వివిధ రకాల పూజల టిక్కెట్లు కొనుగోలు చేసి అభిషేకం, కుంకుమార్చన జరి పించారు. ఆల యం పక్షాన ఈవో సంకటాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సిబ్బంది భక్తులకు తగు సేవలు అందించారు. ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, ఆలయ సూపరింటెం డెంట్ ద్యావళ్ల కిరణ్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, వేదపారాయ ణదారు పాలెపు ప్రవీణ్‌శర్మ, అభిషేక్ పౌరోహి తులు బొజ్జ సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎన్నికల హామీలను నెరవేర్చాలి

భగత్‌నగర్, సెప్టెంబరు 28: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్‌బ్లాక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండ సురేందర్‌రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఆల్‌ఇండియా ఫార్వర్డ్ రాష్ట్ర కౌన్సిల్ సమా వేశంలో సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరికి సంతాపం ప్రకటించి పలు తీర్మానాలు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జిల్లాల విభజన అసంబద్ధంగా, అ శాస్త్రీయంగా జరిగిందన్నారు. కాంగ్రెస్‌పార్టీ మేనిఫెస్టో హామీ లను అమలు చేయాలని అక్టోబర్ 21 నుంచి ఆజాద్‌హింద్ దివస్ నుంచి పార్టీ కార్యాచరణ చేపట్టాలన్నారు. రైతుల రుణ మాఫీ అసంపూ ర్తిగా సాగుతోందన్నారు. ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం లేకపోవడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఫిరాయింపులు రాహుల్‌గాంధీ ఆశయాలకు, ఇండియా బ్లాక్ మౌలిక సూత్రాలకు విరుద్ధంగా ఉందన్నారు. న్యాయవాది కామ్రేడ్ ఎంజావేద్ లతీఫ్‌ను పార్టీరాష్ట్ర చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నామన్నారు. రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల్లో కరీంనగర్ నుంచి బండారి శేఖర్, సత్యారావు, అజి త్, ప్రశాంత్ కుమార్, విజయ్‌కుమార్, బద్రి నేత, రాజశేఖర్‌గౌడ్, సూర్యకిరణ్, ప్రవీణ్ పాల్గొన్నారు.



ఏఐఎఫ్‌బీ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల్లో పాల్గొన్న నాయకులు

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

జైపూర్, సెప్టెంబరు 28:మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని ఇందారం బస్టాండ్ సమీపం లో శుక్రవారం రాత్రి బైక్ బర్రెలను ఢీకొని సిర్ర ప్రవీణ్ (25) అనే యువకుడు మృతిచెందగా పొన్నం అజ య్ పరిస్థితి విషమంగా ఉంది. జైపూర్ రెండో ఎస్ఐ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పోరండ్లకు చెందిన సిర్ర ప్రవీణ్, తిమ్మాపూర్‌కు చెందిన పొన్నం అజయ్ ద్విచక్రవాహనంపై మంచిర్యాలలోని బంధువుల ఇం టికి వెళ్లారు. అనంతరం స్వగ్రామానికి తిరిగి వస్తుం డగా అర్ధరాత్రి ఇందారం బస్టాండ్ సమీంపలో ద్విచక్రవాహనంతో బర్రెలను ఢీకొనడంతో ప్రవీణ్ అక్కడికక్కడే మృతిచెందగా పొన్నం అజయ్ తీవ్ర గాయాలపాలయ్యాడు. అజయ్‌ను చికిత్స నిమిత్తం గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్క డ నుంచి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. మృతు డు ప్రవీణ్ తండ్రి చంద్రయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

చికిత్స పొందుతూ వృద్ధుడి..

పెగడపల్లి, సెప్టెంబరు 28: మండలంలోని దీకొం డ గ్రామానికి చెందిన తాడూరు భూమయ్య (60) చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. పోలీ సులు తెలిపిన వివరాల ప్రకారం భూమయ్య తాను కౌలుకు సాగు చేస్తున్న భూమిలో వేసిన కంది పం టకు పందులు రాకుండా ఉండేందుకని ఈ నెల 10న రాత్రి చేను చుట్టూ వైరు అమర్చిదానికి విద్యు త్ కనెక్షన్ ఇచ్చాడు. 11న ఉదయం కరెంటు వైరు తొలగించేందుకు వెళ్లగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి గాయపడ్డాడు. వెంటనే అతడిని చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. మృతుని కుమారుడు మహేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సీహెచ్. రవికిరణ్ తెలిపారు.

యువకుడి ఆత్మహత్యాయత్నం

కాల్వశ్రీరాంపూర్, సెప్టెంబరు 28: కాల్వశ్రీరాం పూర్‌కు చెందిన చెప్యాల వినోద్ అనే యువకుడు పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్యాయ త్నం చేసుకున్నాడు. గ్రామానికి చెందిన చెప్యాల వినోద్ తాను కొనుక్కున్న భూమిలో గోడ కడుతుం డగా, తన పెద్దమ్మ అయిన మొండెమ్మ భూమిలో తనకు వాటా వస్తుందని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ విషయంపై వినోద్‌ను శనివారం ఎస్సై వెంకటేష్ పోలీస్ స్టేషన్‌కు పిలిపించి కేసు నమోదు చేసినట్లు చెప్పారు. దీంతో వినోద్ మనస్థాపానికి గురై తన పొలం వద్దకు వెళ్లి పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు వెంటనే వినోద్‌ను కాల్వశ్రీరాంపూర్ ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రథ మ చికిత్స జరిపించి, అనంతరం మెరుగైన వైద్యం కోసం 108 ద్వారా కరీంనగర్‌కు తరలించారు.

వేర్వేరు సంఘటనల్లో ఆరుగురిపై కేసు నమోదు

జమ్మికుంట రూరల్, సెప్టెంబరు 28: జమ్మికుంట పోలీస్ స్టేషన్ పరిధిలో వేర్వేరు కారణాలతో ఆరుగు రిపై కేసు నమోదైనట్లు పట్టణ సీఐ వరంగంటి రవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన ల్యాదల్ల మొగిలికి సంబంధించిన భూమిలోకి దామోదర్, చంద్రకళ, అజయ్‌లు ప్రవేశించి కనీలు తొలగించి, టేకు మొక్కలను ధ్వంసం చేయగా బాధితుడి ఫిర్యా దు మేరకు కేసు నమోదు అయింది.

● జమ్మికుంట మండలం గండ్రపల్లికి చెందిన పోల్సాని ఆశోక్‌రావుకు సంబంధించిన పొలంలో తన సోదరుడు వెంకటేశ్వర్‌రావు భూతగాదాలు మనసు లో పెట్టుకొని గడ్డి మందు చల్లడంతో నారు ఎండి పోయిందని బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వెంకటేశ్వర్‌రావుపై కేసు నమోదైంది.

● **జమ్మికుంట:** జమ్మికుంట పట్టణంలోని మో త్కులగూడెంకు చెందిన దాసరి పృధ్విపై ఇద్దరు వ్యక్తులు అకారణంగా దాడి చేసి కాలు విరగొట్టారని, బాధితుడి తల్లి విజయలక్ష్మి ఫిర్యాదు మేరకు సన్ని, మధు అనే వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ వరంగంటి రవి తెలిపారు.

క్రైం కార్నర్

అనారోగ్య కారణాలతో దంపతుల ఆత్మహత్యాయత్నం

భర్త మృతి... భార్య పరిస్థితి విషమం


రమేశ్(ఫైల్)

సిరిసిల్ల క్రైం, సెప్టెంబరు 28: అనారోగ్య కారణాలతో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గాంధీనగర్‌లో భార్యాభర్తలు ఆత్మహత్యకుయత్నించగా భర్త మృతి చెందాడు. భార్య పరిస్థితి విషమంగా ఉంది. స్థానికుల వివరాల ప్రకారం... శని వారం రాత్రి సిరిసిల్ల పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన పాలిస్టర్ వస్త్ర వ్యాపారి సామాల రమేశ్(52), లావణ్య(48) అనే భార్యాభర్తలు ఇంట్లోనే సోడియం నైట్రేట్ తాగారు. భర్త రమేశ్ అక్కడికక్కడే మృతిచెందాడు. వెంటనే స్థానికులు లావణ్య ను చికిత్స కోసం ఎల్లారెడ్డిపేటలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా చికిత్స అంది స్తున్నారు. సంఘటనా స్థలాన్ని టౌన్ ఎస్సై శ్రీనివాసరావు పరిశీలించారు. రమేశ్ 15 ఏళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. అనారోగ్యం కారణంగానే భార్యభర్త లిద్దరు బలవన్మరణానికి ఒడిగట్టారు. ఈ దంపతులకు 11 ఏళ్ల కూతురు ఉంది.

డే కేర్ సెంటర్‌లో వృద్ధురాలి మృతి


పద్మావతి (ఫైల్)

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబరు 28: మండల కేంద్రంలోని వృద్ధుల డే కేర్ సెంటర్‌లో వృద్ధాప్య సమస్యలతో వృద్ధు రాలు వేదాంతి పద్మావతి (87) శనివారం మృతి చెందిందని కేంద్రం కో-ఆర్డినేటర్ మమత తెలిపారు. గంభీరావుపేట మండలం కొత్తపల్లికి చెందిన పద్మావతి ఐదుగురు కూతుళ్లు, కుమారుడికి వివాహాలు జరిపిం చింది. మలి దశలో ఆమె బాగోగులు చూసుకునే వారు లేకపోవడంతో బస్టాండు లో తలదాచుకుంటూ ఇబ్బందుల పాలైంది. విషయం తెలుసుకున్న ఎల్లారెడ్డిపేట మాజీ ఎంపీటీసీ బాలరాజుయాదవ్ ఆమెను ఏడాది కిందట మండల కేంద్రంలోని వృద్ధుల డే కేర్ సెంటర్‌లో చేర్పించారు. అప్పటి నుంచి నిర్వాహకులు ఆమెకు సప ర్యాలు చేశారు. వృద్ధాప్య సమస్య కారణంగా పరిస్థితి విషమించి శనివారం చనిపో యింది. దీంతో నిర్వాహకులు పద్మావతి మృతి వార్తను తూప్రాన్‌లో ఉంటున్న బంధువులకు సమాచారం అందించారు. పద్మావతి మృతదేహాన్ని డే కేర్ సెంట ర్‌లో ఫ్రీజర్‌లో భద్ర పరిచారు. బంధువుల రాక కోసం వేచి చూస్తున్నారు.

డెంగ్యూతో యువకుడి..

రుద్రంగి, సెప్టెంబరు 28: రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రానికి చెందిన గుగ్గిళ్ల శ్రీనివాస్ (35)అనే యువకుడు డెంగ్యూతో శనివారం మృతి చెందాడు. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. రుద్రంగికి చెందిన గుగ్గిళ్ల శ్రీనివాస్‌కు వారం రోజుల క్రితం జ్వరం రావడంతో ఓ ప్రైవేటు ల్యాబ్‌లో రక్త పరీక్షలు చేయించుకున్నాడు. రిపోర్ట్‌లో డెంగ్యూ లక్షణాలు ఉన్నట్లు తేలింది. మెరుగైన చికిత్స కోసం కరీంనగర్‌లోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న సమయంలో ఆరోగ్యం విషమించడంతో శనివారం మృతి చెందాడు.

గోదావరిలో గల్లంతైన వ్యక్తి కోసం గాలింపు

యైటింక్లయిన్‌కాలనీ, సెప్టెంబరు 28: గోదావరి నదిలో గురువారం గల్లంతైన సుద్దాల బాలరాజు కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. బాలరాజు గల్లంతైన సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద గజ ఈతగాళ్లతో వెతికించారు. ప్రత్యేకంగా తెప్పించిన స్పీడ్ బోట్‌తో సుందిల్ల బ్యారేజీ వరకు నదిలో గాలించారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు గేట్లు ఎత్తడంతో నీటి ప్రవాహంలో మరింత ముందుకు వెళ్లే అవకాశం ఉంటుందని పోలీసులు అంచనాకు వచ్చారు. గోదావరి పరివాహక పోలీస్ స్టేషన్‌లకు సమాచారం అందించామని, గుర్తు తెలియని మృత దేహం కనిపిస్తే సమాచారం ఇవ్వాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. ఖని ఏసీపీ మడక రమేష్ గాలింపు చర్యలను పర్యవేక్షించారు. ఈగాలింపు చర్యల్లో సీఐ ప్రసాదరావు, ఎస్సైలు వెంకటేశ్వర్, ఫరీద్, కానిస్టేబుల్స్ కృష్ణారెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, భార్గవ్, ఫైర్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ, పాల్గొన్నారు.

జీవో నం.25ను సవరించి టీచర్ల సర్దుబాటు చేయాలి

కరీంనగర్ టౌన్, సెప్టెంబరు 28: జీవో నం.25ను సవరించిన తర్వాతనే ఉపాధ్యాయుల సర్దుబాటు చేయాలని యుఎస్పీసీ (ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ) డిమాండ్ చేసింది. శనివారం కలెక్టరేట్ ముందు యుఎస్పీసీ జిల్లాశాఖ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించి కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా రాష్ట్ర బాధ్యుడు వి.రాజిరెడ్డి మాట్లాడుతూ ఏ ఒక్క పాఠశాల మూసి వేయబోమని చెబుతూనే గత ప్రభుత్వం జారీ చేసిన జీవో నం.25 ప్రకారం ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించడం సరికాదని అన్నారు. ఈ జీవో ప్రకారం ప్రాథమిక పాఠశాలల్లో 60 మంది విద్యార్థులకు ఇద్దరు టీచర్లు 18 సబ్జెక్టులను బోధించాల్సి ఉంటుందని అన్నారు. అదనంగా నాన్‌టీచింగ్ వర్క్, ఎఫ్ఆర్ఎస్‌లో విద్యార్థుల హాజరు నమోదు, మధ్యాహ్న భోజన వివరాలతో పాటు విద్యాశాఖ అడిగే సమాచారాన్ని ఎప్పటికప్పుడు నివేదికల రూపంలో అందించాల్సి ఉంటుందని అన్నారు. ఉన్నత పాఠశాలల్లో 220 సంఖ్య దాటితే అన్ని సబ్జెక్టులకు అదనంగా ఉపాధ్యాయులను ఇవ్వకుండా కేవలం గణితం టీచర్‌ను కేటాయిస్తారన్నారు. విద్యార్థుల సంఖ్య ప్రతి 30 మందికి ఒక సెక్షన్ పరిగణనలోకి తీసుకోకుండానే గంపగుత్తాగా విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పోస్టులు నిర్ణయించడం కూడా అసం బద్ధంగా ఉందని అన్నారు. ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు, ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఒక ప్రధానోపాధ్యాయుడిని ఇవ్వాలని దశాబ్దాలుగా పోరాడుతున్నా ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోకుండా జీవో 25ను అమలు చేయడం సరికాదన్నారు. ఉపాధ్యాయుల సంఖ్యను తగ్గించడం నాణ్యమైన విద్యకు విద్యార్థులను దూరం చేయడమేనని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో యుఎస్పీసీ రాష్ట్ర నాయకులు రాములు, ఎల్లయ్య, కోహెడ చంద్రమౌళి, బాలయ్య జిల్లా ప్రతినిధులు కుమార్, దామోదర్‌రెడ్డి, నరహరి, జావేద్, చంద్రశేఖర్‌రావు, తూముల తిరుపతి, రాంచంద్రారెడ్డి, శ్రీనివాస్, తిరుపతిగౌడ్, నర్సయ్య, నర్సింహరెడ్డి, శంకర్, సర్వర్, శ్రీనివాస్‌రెడ్డి, వేణుగోపాల్ పాల్గొన్నారు.

గుండెపోటుతో అంగన్‌వాడీ టీచర్ మృతి

తంగళ్లపల్లి, సెప్టెంబరు 28: విధుల్లో భాగంగా సిరిసిల్లలో సమావేశానికి వెళ్తుండగా అంగన్‌వాడీ టీచర్ గుండెపోటుతో మృతి చెందింది. తంగళ్లపల్లి మండలం చిన్న లింగాపూర్‌కు చెందిన అంగన్‌వాడీ టీచర్ శంకరమ్మ శని వారం సిరిసిల్లలోని సమావేశానికి వెళ్తుండగా దారి మధ్యలో గుండెపోటుకు గురైంది. నేరెళ్లలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రాథమిక చికిత్స చేశారు. జిల్లా ఆసుపత్రికి తరలించే క్రమంలో మృతి చెందింది. శంకరమ్మ మృతి విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డి సంతాపం ప్రకటించారు. మృతురాలి కుటుంబానికి తక్షణ సహాయంగా ప్రభుత్వ పరంగా రూ.50 వేల చెక్కును డీడబ్ల్యూఎస్ అధికారి లక్ష్మీరాజం అందజేశారు. అంగన్‌వాడీ టీచర్ల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎదురుగాట్ల మమత, కోశాధికారి కొండికొప్పుల పద్మ, టీ హబ్ కోఆర్డినేటర్ రోజా, ప్రాజెక్టు అధికారి జ్యోతి, సూపర్ వైజర్ సుస్మిత, మాజీ ఎంపీటీసీ బైరినేని రాము, వెంకటేష్, రవి నివాళులర్పించారు.


కుటుంబ సభ్యులకు చెక్కును అందిస్తున్న డీడబ్ల్యూవో లక్ష్మీరాజం

ఉమ్మడి జిల్లా అండర్-19 క్రీడల షెడ్యూల్ విడుదల

కరీంనగర్ స్పోర్ట్స్, సెప్టెంబరు 28: ఉమ్మడి జిల్లా అండర్-19 ఎస్జీఎఫ్ జూనియర్ కళాశాలల క్రీడా పోటీల షెడ్యూల్‌ను జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్, అండర్-19 ఎస్‌జీఎఫ్ అధ్య క్షుడు జగన్‌మోహన్‌రెడ్డి, నిర్వహణ కార్యదర్శి జి మధు జాన్సన్‌లు విడుదల చేశారు. ఉమ్మడి జిల్లాలోని ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొనుటకు అర్హులు. ఈనెల 30వ తేదీన కరీంనగర్ ప్రాంతీయ క్రీడా పాఠశాలలో బాలబాలికలకు రెజ్లింగ్ పోటీలను నిర్వహించనున్నారు. అక్టోబర్ 1న కరీంనగర్ జిల్లా కేంద్రానికి సమీపంలోని కొత్తపల్లి అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్లో హ్యాండ్‌బాల్ క్రీడలో బాల బాలికల విభాగంలో పోటీలను నిర్వహిస్తారు. కొత్తపల్లి అల్ఫోర్స్ ఈ టెక్నో స్కూల్లో బాలబాలికల విభాగాలలో టెన్నిస్, సాఫ్ట్ టెన్నిస్, నెట్‌బాల్ పోటీల ఎంపికలను నిర్వహించనున్నారు. అక్టోబర్2న గోదావరిఖని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో బాలబాలికల విభాగాలలో వెయిట్ లిఫ్టింగ్, స్కేటింగ్, స్విమ్మింగ్, వాటర్ పోలో క్రీడాంశాలలో ఎంపిక పోటీలను నిర్వహించనున్నారు. అక్టోబర్ 4న జగిత్యాల క్లబ్‌లో కరాటే, షటిల్ బ్యాడ్మింటన్, టైక్వాండో క్రీడాంశాలలో బాల బాలికలకు పోటీలను నిర్వహిస్తారు. జగిత్యాల మినీ స్టేడియంలో బాలబాలికలకు బాస్కెట్‌బాల్, మార్షల్ ఆర్ట్స్, బాక్సింగ్ అంశాలలో పోటీలను నిర్వహిస్తారు. 5నజగిత్యాల మినీ స్టేడియంలో బాలబాలికలకు ఫెన్సింగ్, రగ్బీ, షూటింగ్, సెపక్ తక్రా, స్క్వాష్ క్రీడా అంశాలలో ఎంపిక పోటీలను నిర్వహించనున్నారు.

అక్టోబరు 16న కరీంనగర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ జూనియర్ కళాశాలలో బాల బాలికలకు ఎంపికలను నిర్వహించనున్నారు. 17న కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ మైదానంలో బాలబాలికలకు కబడ్డీ పోటీలను నిర్వహిస్తారు. కరీంనగర్ భగత్‌నగర్‌లోని శ్రీకృష్ణ ఆర్చరీ అకాడమీలో బాలబాలికలకు ఆర్చరీ క్రీడాంశంలో పోటీలను నిర్వహిస్తారు. 18న శాతవాహన యూనివర్సిటీ కరీంనగర్ మైదానంలో సైక్లింగ్ రోడ్ అండ్ ట్రాక్, సాఫ్ట్‌బాల్, బేస్ బాల్ క్రీడాంశాల్లో బాల బాలికలకు ఎంపిక పోటీలను నిర్వహించనున్నారు. 19న కరీంనగర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియంలో బాల బాలికలకు అథ్లెటిక్స్, హాకీ క్రీడాంశాల్లో ఎంపిక పోటీలను నిర్వహిస్తారు. 21న కరీంనగర్ కొత్తపల్లి సెయింట్‌జార్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ మైదానంలో బాలబాలికలకు క్రికెట్ అంశంలో ఎంపిక పోటీలను నిర్వహిస్తారు. 22న కరీంనగర్ కొత్తపల్లి అల్ఫోర్స్ ఈ టెక్నో పాఠశాలలో వాలీబాల్, బీచ్ వాలీబాల్, చెస్, జూడో ,యోగస్నాన్ క్రీడాంశాల్లో పోటీలను నిర్వహిస్తారు. 23న కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో బాలబాలికలకు ఫుట్‌బాల్ క్రీడాంశంలో ఎంపిక పోటీలను నిర్వహించనున్నారు. 24న కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ మైదానంలో బాల బాలికలకు ఖోఖో క్రీడాంశంలో ఎంపిక పోటీలను నిర్వహిస్తారు. 25వ తేదీన కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ మైదానంలో బాలబాలికలకు మోడ్రన్ పెంటథ్లాన్ క్రీడాంశాల్లో పోటీలను నిర్వహించనున్నారు. శాతవాహన యూనివర్సిటీ మైదానంలో బాలబాలికలకు 26న ఖురాశ్ క్రీడలో, 29న ఉషు క్రీడా అంశంలో ఎంపిక పోటీలను నిర్వహించనున్నారు. ఈ పోటీలలో పాల్గొనుటకు జనవరి1, 2006 తరువాత జన్మించిన క్రీడాకారులు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు కళాశాల యాజమాన్యం జారీ చేసిన ఐడెంటిటీ కార్డుతో ఎలిజిబిలిటీ ఫామ్‌తో హాజరుకావాలని వారు సూచించారు.

సంక్షిప్త సమాచారం

ఓదెల : కేంద్ర ప్రభుత్వం కాంగ్రెస్‌ను అస్థిరపరచడానికే మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిపై ఈడీ దాడులు చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. మండలంలోని మడకలో శనివారం వారు విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ ఆవుల ముత్తయ్య, అధికార ప్రతినిధి గోసిక రాజేశం మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం చట్టబద్ధత కలిగిన సంస్థలను నిబంధనలకు విరుద్ధంగా, రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉపయోగించుకుంటోందని తెలిపారు. సమావేశంలో నోముల మాధవరెడ్డి, గణేష్ పాల్గొన్నారు.

రామగిరి : మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న హాకథాన్ పోటీలు శనివారం ముగిశాయి. కళాశాలకు చెందిన 84 మంది విద్యార్థులు 14 గ్రూపులుగా విడిపోయి ప్రాజెక్టులకు సంబంధించిన ఆలోచనలను జ్యూరీలకు వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్‌రెడ్డి, ఎస్వీపీసీ డాక్టర్ తిరుపతి, జ్యూరీలుగా కె శ్రీనివాస్‌రావ్, జి శ్రీధర్, వంశీకృష్ణ, రాజు, మహిపాల్, రంజిత్, సమన్వయకర్తలు సందీప్, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్ : మండలంలోని మడిపల్లిలో ఆరోగ్య విస్తరణ అధికారి ఆరెల్లి లక్ష్మణ్ శనివారం విద్యార్థులకు మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు. గంజాయి, సింథటిక్ డ్రగ్స్, పొగాకు తదితర మత్తు పదార్థాలు వాడితే అనారోగ్యాలకు గురై ప్రాణాలు కోల్పోతారని, మత్తు పదార్థాలకు దూరం ఉండాలని తెలియజేశారు. ఏఎన్ఎం శోభ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెద్దపల్లిటౌన్ : విజ్ఞన యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు అల్లం వినోద్‌రెడ్డి శనివారం పట్టణంలోని శాంతి నగర్‌కు చెందిన నిరుపేద మహిళ ఉపాధి కోసం కుట్టు మిషన్ అందజేశాడు. బండి తిరుమల అనే మహిళకు కుట్టు మిషన్ అందజేసిన అనంతరం వినోద్‌రెడ్డి మాట్లాడారు. యువసేన ఆధ్వర్యంలో నియోజకవర్గంలో సేవ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. అహ్మద్, మేహరాజ్, ఒల్లెపు సమ్మవ్వ, పుసాల పద్మ, బండారి లత, పొరండ్ల లక్ష్మీ, వొల్లెను లతలు పాల్గొన్నారు.

పాలకుర్తి : మండలం పరిధిలోని బామ్లా నాయాక్ తండాలో సోలార్ బ్యాటరీల దొంగతనానికి పాల్పడ్డ ఇరువురిని శనివారం అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు బసంత్‌నగర్ ఎస్సై ఆర్ స్వామి తెలిపారు. తండా మాజీ సర్పంచ్ రాజునాయక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎన్టీపీసీకి చెందిన వారణాసి ఒగేష్, సిరిగిరి రమేష్‌లపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

కాల్వశ్రీరాంపూర్ : మండల కేంద్రానికి చెందిన ఐదుగురు మహిళలు గుడుంబా విక్రయిస్తుండగా శనివారం ఎక్సైజ్ పోలీసులు తహసీల్దార్ ఎండీ వకీల్ ఎదుట బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ గుడుంబా తయారుచేసినా, గుడుంబా తయారీకి బెల్లం, ముడిసరుకులు అమ్మినా కఠిన చర్యలు ఉంటాయన్నారు.

పెద్దపల్లి కల్చరల్ : జిల్లా కేంద్రంలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో స్వాతంత్ర్య ఉద్యమకారుడు షాహిద్ భగత్ సింగ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. భగత్‌సింగ్ చిత్రపటానికి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అర్ల సందీప్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్, అభిలాష్, సాగర్, అనిల్, అనిరుద్, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

యైటింక్లయిన్‌కాలనీ : ఈవీఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం కాలనీలో భగత్‌సింగ్ జయంతి కార్యక్రమం జరిగింది. ఫౌండేషన్ ఛైర్మన్ ఇరికి మహేష్ భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు మూకిరి రాజు, అనుము రాములు, బాదె రాజలింగు, రాజేష్, అనిల్, రాజు, రవీంద్ర పాల్గొన్నారు.

కమాన్‌పూర్ : మండల కేంద్రంలో సర్వాయిపాపన్నగౌడ్, చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటు కోసం స్థల సేకరణ చేపట్టాలని కోరుతూ శనివారం మండల ప్రత్యేకాధికారి కాటం భాస్కర్‌కు వివిధ రాజకీయ పార్టీల నాయకులు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో మల్యాల రామచంద్రం గౌడ్, రంగు సత్యనారాయణ, నల్లవెల్లి శంకర్, మచగిరి రాము, జంగపల్లి అజయ్, లక్ష్మణ్, ఎనగంటి పాపారావు, అనవేని లక్ష్మీరాజం, చింతపడు, మధుసూదన్ , మహేష్, జంగపల్లి, సారయ్య ఉన్నారు.

జూలపల్లి : బీటెక్ ఇంజనీరింగ్ చదివి ఇటీవల మూడు ప్రభుత్వ ఉద్యోగాలను సాధించిన మండలంలోని అబ్బాపూర్‌కు చెందిన తొంటి వీరస్వామి శనివారం స్వగ్రామానికి వచ్చిన సందర్భంగా కుర్మసంఘం నాయకుల ఆధ్వర్యంలో ఆ యువకున్ని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జంగం రాయమల్లు, జంగం సతీష్, తొంటి బీరయ్య, తొంటి తిరుపతి, కచ్చు శంకర్, నిట్టు హరిష్, అంజయ్య పాల్గొన్నారు.

జూలపల్లి : రాబోయే దసరా, బతుకమ్మ పండుగలను పురస్కరించుకుని మండల కేంద్రంలో బతుకమ్మ ఆడుకునే స్థలాలను చదునుచేసి మహిళలకు అవసరమైన సౌకర్యాలను ఏర్పాటుచేయాలని కోరుతూ యువకులు శనివారం ఎంపీవో అనిల్‌రెడ్డికి, పంచాయతీ కార్యదర్శి ముజీబ్‌కు వినతిపత్రం అందజేశారు. మల్లెత్తుల కనుకయ్య, బండి రాజయ్య, మేర శ్రీనివాస్, ఎండి అంకూస్, పొలవేని సతీష్, దీకొండ రమేష్ పలువురు పాల్గొన్నారు.

పెద్దపల్లి రూరల్ : గ్రామాల్లో పంచాయతీ కార్యాలయాల్లో పనిచేసే కార్మికుల కృషితోనే గ్రామాలు స్వచ్ఛతగా కళకళ లాడుతాయని పెద్దపల్లి ఎంపీడీవో ఘనుకోట శ్రీధర్ అన్నారు. శనివారం మండలంలోని ముత్తారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా పంచాయతీ కార్మికులకు ముడిసరుకులను ఎంపీడీవో శ్రీధర్, ఎంపీవో ఫయాజ్‌లు పంపిణీ చేశారు. పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

ఎలిగేడు : ధూళికట్ట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సమావేశం పీఏసీఎస్ ఛైర్మన్ పుల్లూరి వేణుగోపాల్‌రావు అధ్యక్షతన జరుగుతుందని ముఖ్య కార్యనిర్వహణ అధికారి రవీందర్‌రెడ్డి తెలిపారు. ఈ సమావేశాని ముఖ్య అతిథిగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు హాజరవుతారని తెలిపారు.

పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

- కలెక్టర్ కోయ శ్రీహర్ష

సుల్తానాబాద్, సెప్టెంబర్ 28: కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లోని విద్యార్థినులు రాబోయే పదో తరగతి, ఇంటర్ మీడియట్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. శనివారం కలెక్టర్ మండలంలోని భూపతిపూర్‌లో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించారు. అక్కడ ఉన్న వసతులను పరిశీలించారు. పాఠశాల అడాప్షన్ ప్రోగ్రామ్‌లో భాగంగా రఘు వంశీ మెషిన్స్ టూల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎగ్జిగ్యూటివ్ డైరెక్టర్ పల్లెపాటి ప్రీతి, తెలంగాణ ఇంపాక్ట్ గ్రూప్ డైరెక్టర్ అర్చన సురేష్, ప్రాజెక్ట్ మేనేజర్ మెర్సీ మేరీ ఆధ్వర్యంలో కేజీబీవీలో బాలికల కోసం ప్రత్యేకంగా ఏడు లక్షల వ్యయంతో నిర్మించిన టాయిలెట్లను శనివారం కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలికలకు క్రీడాపరికరాలను కలెక్టర్ పంపిణీ చేశారు. అంతకుముందు కలెక్టర్ తదితరులు మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో నిర్మాన్ ఆర్గనైజేషన్ సీనియర్ మేనేజర్ మహేష్ కుమార్, జెండర్ అండ్ ఈక్విటీ కోఆర్డినేటర్ కవిత, స్పెషల్ ఆఫీసర్ స్వప్న తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

నవజాత శిశు యూనిట్ లో పరికరాల ఏర్పాటుకు చర్యలు

పెద్దపల్లిటౌన్, సెప్టెంబరు 28: నవజాత శిశు యూనిట్‌లో అవసరమైన పరికరాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ కోయశ్రీహర్ష తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలో ఉన్న మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రాన్ని తెలంగాణ సోషల్ ఇంపాక్ట్ గ్రూప్ డైరెక్టర్ అర్చనసురేష్‌తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. నూతనంగా ఏర్పాటు చేస్తున్న నవజాత శిశువుల ప్రత్యేక విభాగాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రీతి, ప్రాజెక్టు మేనేజర్ మేరీ, నల్ల ఫౌండేషన్ నల్ల మనోహర్‌రెడ్డి, జిల్లా సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, ఆర్ఎంవో డాక్టర్ రవీందర్, డాక్టర్ వాసుదేవరెడ్డి, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

క్షణికావేశంలో నేరాలకు పాల్పడవద్దు

- జిల్లా జడ్జి హేమంత్‌కుమార్



లోక్ అదాలత్‌లో మాట్లాడుతున్న జిల్లా జడ్జి హేమంత్‌కుమార్



ఖనిలో కేసును పరిష్కరిస్తున్న జడ్జిలు

పెద్దపల్లిటౌన్, సెప్టెంబరు 28: ఆలోచనతో ముందుకు సాగితే ఏలాంటి నేరాలు జరుగవని జిల్లా జడ్జి హేమంత్‌కుమార్ పేర్కొన్నారు. స్థానిక కోర్టులో శనివారం ఏర్పాటు చేసిన జాతీయ లోక్ అదాలత్‌లో ఆయన మాట్లాడారు. మంచి ఆలోచనలుంటే కుటుంబాల్లో ఎలాంటి కలహాలకు చోటుచేసుకోవన్నారు. క్షణికావేశానికి గురై నేరాలకు పాల్పడి కేసుల్లో ఇరుకొన్ని ఇబ్బందులు పడవద్దని సూచించారు. ఎంతటి సమస్యనైనా చర్చించుకుంటే పరిష్కారం దొరుకుతుందన్నారు. మొత్తం 21,745 కేసులు పరిష్కరించినట్లు తెలిపారు. సీనియర్ సివిల్ జడ్జి స్వప్నరాణి, జూనియర్ జడ్జీ, కే రాణి, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు లకిడి భాస్కర్, కోటగిరి శ్రీనివాస్, ఏసీపీ గజ్జి కృష్ణ, వెంకటరమణ, బ్యాంకు అధికారులు, ఎక్సైజ్ అధికారులు, న్యాయవాదులు, కక్షిదారులు పాల్గొన్నారు.

కోల్‌సిటీ : గోదావరిఖనిలోని అదనపు జిల్లా, సబ్‌కోర్టు, జూనియర్ సివిల్ జడ్జి కోర్టుల్లో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లలో గోదావరిఖని అదనపు జిల్లా జడ్జి డాక్టర్ శ్రీనివాసరావు, సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసులు, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్ మంజుల హాజరై మాట్లాడారు. లోక్ అదాలత్‌లో మొత్తం 938 కేసులు పరిష్కారం కాగా రూ.47,96,914 సెటిల్‌మెంట్ అయ్యాయి. అసిస్టెంట్ పీపీ షాహెద్‌పర్వీన్, గోదావరిఖని ఏసీపీ మడక రమేష్, సీఐలు ఇంద్రసేనారెడ్డి, ప్రవీణ్‌కుమార్, ప్రసాద్‌రావు, ఎస్ఐలు సతీష్, వెంకట్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తౌటం సతీష్, లోక్‌అదాలత్ సభ్యులు ప్రకాష్, పెట్టెం శ్రీనివాస్, గడమల్ల శ్రీనివాస్, శీతకారి చంద్రశేఖర్, ప్రదీప్, కుమార్, సురేష్, సీనియర్ న్యాయవాదులు సంజయ్‌కుమార్, శైలజ, మేడ చక్రపాణి, ముచ్చకుర్తి కుమార్ పాల్గొన్నారు. కక్షిదారులకు పిరమిడ్ సొసైటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.

సుల్తానాబాద్ : సుల్తానాబాద్ కోర్టులో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించి పలు చట్టాల గురించి ప్రజలకు కక్షిదారులకు అవగాహన కల్పించారు. అలాగే జాతీయ లోక్ అదాలత్‌ను పురస్కరించుకుని మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కోర్టులో లోక్ అదాలత్‌ను నిర్వహించారు. జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ మాట్లాడారు. 896 కేసులు పరిష్కరించినట్టు కోర్టు అధికారులు తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు పడాల శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి జోగుల రమేష్, ఏపీపీ శ్యామ్ ప్రసాద్, ఏజీపీ ఆవుల లక్ష్మీరాజం యాదవ్, లోక్ అదాలత్ మెంబర్లు ఆలూరి శ్రీనివాస్ రావు, సిఐ సుబ్బారెడ్డి, సుల్తానాబాద్, కాల్వశ్రీరాంపూర్, జూలపల్లి ఎస్ఐలు శ్రావణ్ కుమార్, శ్రీధర్, వెంకటేశ్ పాల్గొన్నారు.

మంథని : జాతీయ లోక్ ఆదాలత్‌ను పురస్కరించుకొని స్థానిక కోర్టులో అదాలత్‌ను శనివారం నిర్వహించారు. మంథని అడిషనల్ జూనియర్ సివిల్‌జడ్జి మూల స్వాతిగౌడ్ మాట్లాడారు. 360 కేసులను పరిష్కరించారు. మంథని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కేవీఎల్ఎన్ హరిబాబు, ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి రఘోత్తంరెడ్డి, సీఐ రాజు, న్యాయవాదులు శశిభూషణ్ కాచే, ఎస్. భాస్కర్‌రెడ్డి, కటకం శ్రీనివాస్, బోట్ల అంజనేయులు, కస్నూరి శ్రీహరి, ఎస్ఐలు రమేష్, చంద్రకుమార్, అనిల్, వివిధ బ్యాంకుల బ్యాంకుల అధికారులు, కక్షిదారులు పాల్గొన్నారు.



సుల్తానాబాద్‌లో కేసును పరిష్కరిస్తున్న జూనియర్ సివిల్ జడ్జి గణేష్

దేవుడి పేరిట ఆలయ మాజీ డైరెక్టర్ వసూళ్లు

కమాన్‌పూర్, సెప్టెంబరు 28 : ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఆదివరాహ స్వామి ఆలయ మాజీ డైరెక్టర్ దేవుడి పేరిట వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రత్యేక పూజలు, అన్నదానాలు జరిపిస్తానంటూ దూర ప్రాంతాల నుంచి ఆలయానికి వచ్చే భక్తులతో నమ్మబలికి అందినంత దండుకుంటున్నాడని పలువురు ఆరోపిస్తున్నారు. డైరెక్టర్‌గా కొన్ని నెలల క్రితమే తన పదవీ కాలం ముగిసినా ఆలయ సమీపంలో కొత్తగా నిర్మాణాలు చేపడుతున్నామంటూ పెద్దఎత్తున డబ్బులు వసూలు చేస్తున్నట్లు తెలిసింది.

ముఖ్యంగా ఆలయానికి వచ్చే వీఐపీల ఫోన్ నంబర్లను తీసుకొని ఆలయంలో వారిపేరిట స్వామి వారికి ప్రత్యేక పూజలు, అన్నదానం చేయిస్తామని డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అయినా ఆలయ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తగిన చర్యలు చేపట్టాలని భక్తులు కోరుతున్నారు.

● ప్రాధాన్యం ఇవ్వడం సరికాదు..

- రానావేనా లక్ష్మణ్, కమాన్‌పూర్.

ఆలయంలో పదవీ కాలం పూర్తయిన వారికి అధికారులు ప్రాధాన్యం ఇవ్వడం సరికాదు. ఉన్నతాధికారులు విచారణ జరిపితే చాలా విషయాలు బయటకు వస్తాయి.అధికారులు చర్యలు తీసుకోవాలి.

● మా దృష్టికి వచ్చింది..

- కాంతారెడ్డి, ఆలయ ఏవో

గతంలో కూడా ఈ విషయం మా దృష్టికి వచ్చింది. సదరు వ్యక్తిని మందలించగా స్వామి వారిని దర్శనం కోసం వస్తున్నానని సమాధానం చెప్పాడు. త్వరలో ఆధారాలు సేకరించి చర్యలు తీసుకుంటాం. ఆలయ అభివృద్ధికి గానీ అన్నదానాలకు గానీ మా సిబ్బంది వద్ద రశీదు తీసుకోవాలి. భక్తులు ఎవరికీ డబ్బులు ఇవ్వొద్దు.

రాష్ట్రంలో అరాచక పాలన

పెద్దపల్లిటౌన్, సెప్టెంబరు 28: రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తోందని బీజేపీ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు మీస అర్జున్‌రావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎంబీ గార్డన్‌లో రెండవ విడత సభ్యత్వ నమోదుపై కార్యకర్తలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అర్జున్‌రావు మాట్లాడుతూ హైడ్రా పేరుతో రేవంత్‌రెడ్డి పేదప్రజలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడటాన్ని ఖండించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే పూర్తి వ్యతిరేకతను ఎదుర్కొంటోందని, దీంతో ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారన్నారు. పల్లె సదానందం, పర్శ సమ్మయ్య, తుడి రవీందర్, పెండ్యాల రమేష్, అక్కెపల్లి క్రాంతి కుమార్, పెండ్యాల కరుణాకర్, జంగ చక్రధరరెడ్డి, పెండ్యాల కుమార్, ఎండి పహీం, కొమిరిశెట్టి రమేష్, బొంకూరి సాగర్, కనుకుంట్ల స్వామి, మెరుగు రవిందర్, చాట్ల కొండల్, వేల్పుల వెంకటేష్, కాసనగొట్టు విజయ్, మంథని క్రిష్ణ, బండ కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

జనాభా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలి


పెద్దపల్లిటౌన్, సెప్టెంబరు 28: మాదిగల జనాభా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు పిడమర్తి రవి పేర్కొన్నారు. మేలు కొల్పు యాత్రలో భాగంగా శనివారం పెద్దపల్లికి వచ్చిన పిడమర్తి రవి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఏబీసీడీ వర్గీకరణ 30 ఏళ్ళ పోరాటంలో కేవలం 7 శాతం రిజర్వేషన్ అమలు అయ్యిందని, జనాభా ప్రకారం 12 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఊట్ల వర ప్రసాద్, పాపయ్య, బొంకూరి అవినాష్, లక్ష్మన్, వరప్రదీప్, చిలుక రాజేష్, అక్కపాక సంపత్, బూడిద శంకర్ తదితరులు పాల్గొన్నారు.

జూలపల్లిలో భూలక్ష్మి విగ్రహం చోరీ..

కమాన్‌పూర్, సెప్టెంబర్ 28 : మండలంలోని జూలపల్లిలో భూలక్ష్మి విగ్రహం అపహరణకు గురైంది. విషయం గ్రామంలో తెలియడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్ఐ కొట్టే ప్రసాద్ వచ్చి గాలింపు చర్యలు చేపట్టగా గ్రామానికి 20 మీటర్ల దూరంలో గడ్డివాము పక్కనున్న చెట్లపొదల్లో విగ్రహం లభ్యమైంది. పంబాల పూజారులు విగ్రహాన్ని తీసుకువచ్చి పునఃప్రతిష్ట చేశారు.

నిందితులపై చర్యలు తీసుకోవాలి

జూలపల్లి గ్రామంలోని భూలక్ష్మి విగ్రహాన్ని ఎత్తికెళ్లిన ఘటనపై పోలీసులు విచారణ చేసి నిందితులపై చర్యలు తీసుకోవాలని ఆయాల పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గ్రామంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిస్తామని తెలిపారు. సమావేశంలో పోలుదాసరి సాయికుమార్, చొప్పరి తిరుపతి, బొమ్మగాని అనిల్‌గౌడ్, మారబోయిన ముత్యాలు, బుర్ర సదానందం, ఎలబోయిన రామ్మూర్తి, ఇరుగురాల తిరుపతి, ఇరుగురాల కుమార్ తదితరులు ఉన్నారు.



ఐఎన్‌టీయూసీలో సర్వేయర్ల చేరిక

గోదావరిఖని, సెప్టెంబరు 28: రామగుండం ఏరియా-1, 2, 3 నుంచి దాదాపు 20మంది ఐఎన్‌టీయూసీలో జాయిన్ అయ్యారు. ఈ సందర్భంగా సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ వారికి కండువా కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. ఐఎన్‌టీయూసీలో చేరిన వారిలో గణేష్, రాము, తిరుపతి, సతీష్, శ్రీధర్ బాబు, సమ్మా నాయక్, నరేందర్, భరత్, రాజు, మహేందర్, యాదగిరి, వెంకటరెడ్డి, రాజ నరసింహ రెడ్డి, రమేష్, వెంకటేష్ ఉన్నారు. ఆర్‌జీ-2 సెక్రెటరీ అవినాష్, సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నరసింహరెడ్డి, సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి, జనరల్ సెక్రెటరీ లక్ష్మీపతిగౌడ్, జనరల్ సెక్రెటరీ అక్రం, జిల్లా అధ్యక్షులు దాస్, సెంట్రల్ క్యాంపెనింగ్ ఇన్‌చార్జి వికాస్ కుమార్‌యాదవ్, శంకర్ నాయక్, ఆర్‌జీ-1 వైస్ ప్రెసిడెంట్ సదానందం, ఆర్‌జీ-2 వైస్‌ప్రెసిడెంట్ కొత్త సత్యనారాయణరెడ్డి, సంపత్‌రెడ్డి, సత్యనారాయణ పాల్గొన్నారు.

కాంట్రాక్టు డ్రైవర్లకు బోనస్ చెల్లించాలి

యైటింక్లయిన్‌కాలనీ, సెప్టెంబరు 28: కాంట్రాక్టు డ్రైవర్లందరికీ దీపావళి బోనస్ చెల్లించాలని కోరుతూ ఓసీపీ-3 మేనేజర్ భరత్‌కుమార్‌కు శనివారం సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం ఆర్జీ-2 గౌరవ అధ్యక్షుడు ఉల్లి మొగిలి వినతిపత్రాన్ని అందజేశారు. రూ.5000 చొప్పున ప్రతి కాంట్రాక్టు డ్రైవర్‌కు దీపావళి బోనస్ ఇవ్వాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ఉమాశంకర్, ఆశిష్, సమ్మయ్య, అరుణ్, రవి పాల్గొన్నారు.

డిపార్ట్‌మెంట్లను తనిఖీ చేసిన ఆర్జీ-1 జీఎం

గోదావరిఖని, సెప్టెంబరు 28: ఆర్‌జీ-1 జీఎం కార్యాలయంలోని వివిధ విభాగాలను శనివారం జీఎం లలిత్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యాలయంలోని విభాగాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి డిపార్ట్‌మెంట్‌లో రికార్డులను స్కానింగ్ చేసి డిజిటలైజ్ చేసుకోవాలని, కార్యాలయం చుట్టూ ఉన్న చెత్త, స్క్రాప్‌ను వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. గత వారం రోజులుగా అన్నీ గనులపై, డిపార్ట్‌మెంట్లలో స్వచ్ఛత హీ స్పెషల్ కాంపెన్‌లో భాగంగా కార్యాలయాలను శుభ్రపర్చడం, సుందరీకరణ చేయాలని సూచించారు. కార్యాలయంలో వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేకంగా పార్కింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఆయన వెంట పర్సనల్ జీఎం కిరణ్‌బాబు, ఏజీఎం(సివిల్) నాగేశ్వర్‌రావు, సర్వే అధికారి ప్రభాకర్, వర్క్‌షాప్ డీజీఎం జితేందర్‌సింగ్, ఫైనాన్స్ డీజీఎం ధనలక్ష్మి, ఫారెస్ట్ అధికారి కరుణ, పర్చేజ్ అధికారి శ్రీనివాస్, డీవైఎస్ఈ వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



కార్యాలయాన్ని తనిఖీ చేస్తున్న జీఎం లలిత్‌కుమార్

రేపటి ధర్నాను విజయవంతం చేయండి

శ్రీరాంపూర్, సెప్టెంబరు 28: ఏఐటీకేఎంఎస్ (బీఎంఎస్) ఆధ్వర్యంలో ఈనెల30న కొత్తగూడెం సింగరేణి ప్రధాన కార్యాలయంఎదుట నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని యూనియన్ కేంద్ర ఉపాధ్యక్షుడు చాట్ల అశోక్ ఒకప్రకటనలో కోరారు. సీఎంపీఎఫ్ కుంభకోణంపై సీబీఐ దర్యాప్తు, సింగరేణికి రాష్ట్రప్రభుత్వం నుంచి రావాల్సిన 33వేల కోట్ల రూపాయల బకాయిలు చెల్లించాలని, కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన ఎన్నికల వాగ్దానాలు నెరవేర్చాలనే డిమాండ్లతో నిర్వహించే ఈధర్నాకు కార్మికులు భారీఎత్తున తరలిరావాలని ఆయన కోరారు.

విజేతలకు అభినందన

గోదావరిఖని, సెప్టెంబరు 28: ఒడిస్సా రాష్ట్రంలోని సబల్‌పూర్ మహానంది కోల్‌ఫీల్డ్ లిమిటెడ్ ఐబీ వ్యాలీ ఏరియాలో ఈనెల 27న నిర్వహించిన కోల్ ఇండియా స్థాయి బాడీ బిల్డింగ్, పవర్ లిఫ్టింగ్ పోటీల్లో సింగరేణి ఏరియా ఆసుపత్రిలో పని చేస్తున్న సాయిలత 84కిలోల విభాగం పవర్ లిఫ్టింగ్‌లో స్వర్ణపతకం, సివిల్ డిపార్ట్‌మెంట్‌లో ఫిట్టర్‌గా పని చేస్తున్న రాజయ్య 84కిలోల వెయిట్ లిఫ్టింగ్‌లో కాంస్య పతకం సాధించారు. వీరిని ఆర్‌జీ-1 జీఎం లలిత్‌కుమార్, పర్సనల్ మేనేజర్ కిరణ్ బాబు, స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ బంగారు సారంగపాణి అభినందించారు.

మానేరు పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ముత్తారం, సెప్టెంబరు 28: లోయర్ మానేరు డ్యాం గేట్లు ఎత్తడంతో ముత్తారం మండల సరిహద్దుల్లో ప్రవహిస్తున్న మానేరు నదిలో వరద ఉధృతి పెరిగే అవకాశం ఉన్నందున పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై గోపతి నరేష్ తెలిపారు. మిడ్ మానేరు నుంచి వస్తున్న వరద నీటిని దృష్టిలో వుంచుకొని ఉన్నతాధికారుల సూచనలు మేరకు లోయర్ మానేరు డ్యామ్ ప్రాజెక్ట్ వరద గేట్లు ఎత్తి నీటిని మానేరులోని వదులుతున్నట్లు వివరించారు. మానేరు పరివాహక ప్రాంతంలోకి చేపలు పట్టేవారు, గొర్రె కాపరులు, రైతులు వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

అవార్డు గ్రహీతకు సన్మానం

ఓదెల, సెప్టెంబరు 28: అర్చక రత్న బిరుదు అవార్డు గ్రహీత ఆరుట్ల నరసింహచారిని ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. క్షేత్రంలో శనివారం నిర్వహించిన సమీక్ష సమావేశ అనంతరం అర్చక రత్న బిరుదు అవార్డు గ్రహీత ఆరుట్ల నరసింహచారిని ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో సన్మానించారు. అనంతరం ఛైర్మన్ మేకల మల్లేశం మాట్లాడుతూ స్థానిక భ్రమరాంబ మల్లికార్జునస్వామి ఆలయ ఖ్యాతిని నలుదిశలా చాటాలని అన్నారు. కార్యక్రమంలో ఈవో సుధాకర్, ధర్మకర్తలు కనికిరెడ్డి సతీష్, బత్తుల రమేష్‌బాబు, ఆరెల్లి మొండయ్య, చింతం మొగిలి, మూడెత్తుల శ్రీనివాస్, చింతం వెంకటస్వామి, మ్యాడగొని శ్రీకాంత్, రాపర్తి మల్లేశం పాల్గొన్నారు.

తిరుమలలో ప్రసాదాల కల్తీపై చర్యలు తీసుకోవాలి

సుల్తానాబాద్, సెప్టెంబరు 28: తిరుమలలో ప్రసాదాల కల్తీలో బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని శనివారం సుల్తానాబాద్ వేణుగోపాల స్వామి ఆలయం ఆవరణలో సామాజిక కార్యకర్త తుమ్మ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో హిందూ సంఘాల ప్రతినిధులు, అర్చకులు పండితులు ఒక్క రోజు దీక్ష చేపట్టారు. కార్యక్రమంలో జిల్లా పురోహిత సంఘాల అధ్యక్షులు కొండపాక శ్రీనివాసాచార్యులు, అర్చకులు సౌమిత్రి హరిణి-శ్రావణ్ కుమార్, పురోహితులు రమేష్ శర్మ, శంకరశర్మ, పల్లా కిషన్, గంధం రాజేశ్, డీఎస్ రాజు, నారాయణరావు, హిందూసంఘాల ప్రతినిధులు శివనాత్రి ప్రసాద్, కూకట్ల నాగరాజు, సతీష్, రాసూరి ప్రవీన్, మాదూరి సందీప్, సూర్య, గోలి శ్రీనివాస్, ఆగండ్ల శంకర్, జనార్ధన్, సర్వేశ్, రమేష్, శ్రీదేవి, భాగ్యలక్ష్మి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

6న కంటి వైద్య శిబిరం

కళ్యాణ్‌నగర్, సెప్టెంబరు 28: ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అక్టోబరు 6న ఎల్‌బీనగర్‌లోని 32వ డివిజన్ కార్పొరేటర్ క్యాంపు కార్యాలయంలో ఉచితంగా కంటి పరీక్ష శిబిరం నిర్వహించనున్నట్టు కార్పొరేటర్ ఐత శివకుమార్, ఆలయ ఫౌండేషన్ సీఈవో మల్లవరపుల విజయానంద్ తెలిపారు. శనివారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంత ప్రజల కోసం అక్టోబరు6న ఈ శిబిరాన్ని నిర్వహించనున్నట్టు తెలిపారు. ఆలయ ఫౌండేషన్ సభ్యులు శ్యామ్ కుమార్, హరికృష్ణ, రవీందర్, ప్రశాంత్, మహేష్, ఐత దేవి, చందు, రఘురాం, కిరణ్ పాల్గొన్నారు.

'పిల్లలందరికీ పోషకాహారం అందించాలి'

పెద్దపల్లిటౌన్, సెప్టెంబరు 28: పిల్లలందరికీ అవసరమైన పోషకాహారం అందించేందుకు పటిష్ఠ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. శనివారం స్థానిక నందన గార్డెన్స్‌లో నిర్వహించిన పోషణ్ మహ 2024 జిల్లా స్థాయి సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి పాల్గొన్న చింతకుంట విజయరమణారావు పాల్గొన్నారు. పోషణ్ మహ కార్యక్రమంలో భాగంగా నందన్ గార్డెన్‌లో నిర్వహించిన గర్భిణులకు శ్రీమంతం, పసిపిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కమిషన్ సభ్యురాలు కే.రేవతి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఈర్ల స్వరూప, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, సిడిపిఓ లు, అంగన్ వాడి టీచర్లు, సంబంధిత అధికారులు, పట్టణ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇప్టా సమావేశాలకు హాజరైన నాయకులు

గోదావరిఖని, సెప్టెంబరు 28: ఒరిస్సా రాష్ట్రంలోని కటక్‌లో శనివారం నుంచి ప్రారంభమైన ఇండియన్ పీపుల్స్ థియేటర్ అసోసియేషన్(ఇప్టా) జాతీయ సమితి సమావేశాలకు జిల్లా నాయకులు హాజరయ్యారు. ఈసమావేశంలో శాంతి, సౌభ్రాతృత్వం, సమగ్రత, భిన్నత్వంలో ఏకత్వం, మత సామరస్యం తదితర అంశాలపై చర్చించి ప్రగతిశీల భావాలను వ్యాప్తి చేయడానికి విశాల దృక్పథంతో సాంస్కృతిక కార్యక్రమాలు రూపొందించేందుకు నిర్ణయాలు తీసుకున్నారు. సమావేశాల్లో తెలంగాణ ప్రజానాట్య మండలి నాయకులు ప్రజా గాయకుడు కే స్వామి, పల్లె నరసింహ, కే.లక్ష్మీనారాయణ, కే శ్రీనివాస్, కొండలరావు, కే ఉప్పలయ్య పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

పాలకుర్తి, సెప్టెంబరు 28: మండలం పరిధిలోని కన్నాల రజీవ్‌కాలనీకి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ వార్డు సభ్యులు మొహమ్మద్ ఇబ్రహీం ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా శనివారం రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ సేవాసమితి ఛైర్మన్ మనాలీ ఠాకూర్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు మేకల గంగమ్మ, మేకల దీప, మాజీ వార్డు సభ్యులు యూసఫ్ బేగ్ తదితరులు ఉన్నారు.

పారిశుధ్యంపై దృష్టి సారించాలి

పాలకుర్తి, సెప్టెంబరు 28: మండల పరిధిలోని ఈసాలతక్కళ్లపల్లి గ్రామంలో శనివారం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. వివిధ గ్రామాల 36మంది పారిశుధ్య కార్మికులతో పాటు ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శుల పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో డీఎల్‌పీవో వేణుగోపాల్, ఎంపీడీవో పొల్సాని శశికళ, ఎంపీవో సుదర్శన్ పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలల అధ్యాపకుల సంఘం కార్యవర్గం

కోల్‌సిటీటౌన్, సెప్టెంబర్ 28: జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాలల అధ్యాపకుల సంఘం నూతన కార్యవర్గం శనివారం ఎన్నికైంది. జిల్లా అధ్యక్షుడిగా జి.శ్రీధర్, ఉపాధ్యక్షులుగా సిహెచ్ ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి జూపాక శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శిగా ఎన్.నర్మద, కోశాధికారిగా జి.గీతావాణి, మహిళా కార్యదర్శి ఎ.మాధవీలత, రాష్ట్ర కౌన్సిలర్‌గా కె.శ్రీనివాస్, ఎస్.నిర్మల ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలకు అధికారిగా ప్రిన్సిపల్ సయ్యద్ సలీం వ్యవహరించగా ప్రత్యేక అధికారులుగా కె.రవీందర్‌రెడ్డి, ఎం.మహేందర్‌కుమార్ ఉన్నారు. కాగా నూతన కార్యవర్గాన్ని జిల్లా డీఐఈవో డి.కల్పన శాలువలతో సన్మానించి అభినందించారు.

ట్రెక్కింగ్ క్యాంప్‌నకు ఎంపికైన కెడెట్లు

కోల్‌సిటీటౌన్, సెప్టెంబరు 28: అక్టోబర్ మొదటివారంలో ఆంధ్రప్రదేశ్‌లోని అరకు వ్యాలీలో జరుగనున్న ఆలిండియా ట్రెక్కింగ్ క్యాంప్‌నకు గోదావరిఖని సెక్రెడ్ హార్ట్ హైస్కూల్‌కు చెందిన ఎన్‌సీసీ కెడెట్లు ఎంపికయ్యారు. ఇటీవల కరీంనగర్‌లో జరిగిన ఎంపికల్లో నలుగురు కెడెట్లు పి.కార్తీక్, కె.రాజ్‌కుమార్, ఎస్.అచ్యుతనందు, కె.సాయిచరణ్‌లు ప్రతిభ కనపర్చారు. ఎంపికయిన కెడెట్లను శనివారం పాఠశాల ఆవరణలో జరిగిన అభినందన కార్యక్రమంలో కరస్పాండెంట్ మరియగోరేటి, ప్రిన్సిపల్ ఆరోగ్య మేరి, ఎన్‌సీసీ ఫస్ట్ ఆఫీసర్ జ్యోత్స్న, 9వ తెలంగాణ బెటాలియన్ హవల్‌దార్ గులాబ్‌సింగ్, ఉపాధ్యాయులు అభినందించారు.

'ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైంది'

ఎలిగేడు, సెప్టెంబరు 28: ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైందని స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం గంద్ర దేవేందర్‌రావు అన్నారు. శనివారం మండలంలోని నర్సాపూర్ గ్రామంలో ఉత్తమ ఉపాధ్యాయ సేవలు అందించి మరో చోటికి ప్రమోషన్‌పై వెళ్లిన మంజుల, భవానిలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం వెంకటేశ్వర్‌రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మన్ విమలశంకర్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భూ సమస్యలపై దళారులను ఆశ్రయించవద్దు

కాల్వశ్రీరాంపూర్, సెప్టెంబరు 28: భూ సమస్యలు ఉంటే మధ్య దళారులను ఆశ్రయించవద్దని నేరుగా తాహసిల్దార్ కార్యాలయంకు రావాలని రైతులకు తాసిల్దార్ ఎండి వకీల్ సూచించారు. శనివారం తహసిల్దార్ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు తహసిల్దార్ ఎండి వకీల్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ భూమితో పాటు ఏదైనా సమస్యలుంటే నేరుగా తహసీల్దార్ కార్యాలయంలో సంప్రదించాలని, పారదర్శకంగా సత్వర సేవలందిస్తామన్నా రు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. డిప్యూటీ తహసీల్దార్ శంకర్, ఆర్ఐలు రాజేందర్, ఎండీ అజీమ్, సిబ్బంది ఉన్నారు.

అప్పన్నపేటలో ఉచిత వైద్య శిబిరం

పెద్దపల్లి రూరల్, సెప్టెంబరు 28 : మండలంలోని అప్పన్నపేటలో రాగినేడు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. జిల్లా ఆసుపత్రి ఐసీటీసీ కౌన్సిలర్ శంకర్, పంచాయతీ కార్యదర్శి శ్రీలత, వైద్యురాలు సౌమ్య, హెల్త్‌అసిస్టెంట్ సదానందం తదితరులు పాల్గొన్నారు.